



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 98 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 31 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-





# ఇటు సంక్షేమ పథకాలు.. అటు అభివృద్ధి పరుగులు...

- 2025లో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్‌తో 2025లో కూటమి పాలన
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్....ప్రభుత్వ చొరవతో లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో ఆశలకు నాంది
- నాడు భూముల కబ్జా... నేడు రాజ ముద్రతో దర్జా
- సంస్కరణల బాట పట్టిన విద్యా-వైద్య రంగాలు...ఇరిగేషన్‌లో మార్పులు
- అద్భుత వేగంతో అమరావతి... పూర్తి దిశగా పోలవరం
- 2025లో నాయుడు గిరీని పరిచయం చేసిన సీబీఎన్
- 2025లో ఉషోదయం... ఇక 2026లో నవోదయం
- కొత్త ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ప్రజల ఆశలను నెరవేర్చిన 2025.... ఆకాంక్షలు తీర్చేలా 2026

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏడాదిలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన విజయాలు సాధించింది. ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను నెరవేర్చింది. చెప్పని అంశాలను ప్రజలకు అందించింది. విభజనను మించిన విధ్వంసాన్ని 2019-2024 మధ్య కాలంలో గత పాలకులు చేశారు...ప్రజలు అనుభవించారు. 2024 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు అస్తవ్యస్తమైన వ్యవస్థలను సరి చేయడానికే కాలం సరిపోయింది. పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేనంత రీతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసేసింది నాటి వైసీపీ ప్రభుత్వం. దీంతో విభజన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి నాటి ప్రభుత్వం శ్రమించిన దానికంటే రెండింతలు ఎక్కువగా శ్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత 2025 తొలి నాళ్లల్లో రాష్ట్రంలోని వ్యవస్థలు నెమ్మదిగా గాడిలో పడ్డాయి. అప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమాన్ని... అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టించింది. కనీ వినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే కొన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించినా... 2025 సంవత్సరంలో మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కేంద్రం పూర్తి స్థాయిలో అందిస్తున్న సహకారాన్ని మిగతా .. 2లో..

బెంగాల్ సర్కార్ వల్లే సరిహద్దుల్లో

## కంచె వేయలేకపోతున్నాం : అమిత్ షా



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని మిగతా .. 2లో..

సంక్రాంతికి

## మరో 11 ప్రత్యేక రైళ్లు

### దక్షిణ మధ్య రైల్వే



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించిన రైళ్లకు అదనంగా మరో 11 ట్రైన్లను నడపనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 7 నుంచి 12వ తేదీ మధ్య కాకినాడ-వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆయా రైళ్లలో 1ఏసీ, 2 ఏసీ, మిగతా .. 2లో..

## కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది

- 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్‌తో వస్తామని చెప్పాం
- 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణకు అడుగులు వేశాం
- ముక్కోటి పర్వదినాన సమస్యకు పరిష్కారం చూపడం ఆనందంగా ఉంది
- రూ. 20.77 కోట్లతో డ్రెయిన్ ఆధునికీకరణ
- శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులను వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కోనసీమ, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నం పెట్టే రైతుకు అండగా నిలబడుతుంది కూటమి ప్రభుత్వం. మన రాష్ట్రం రైతు కన్నీరు పెట్టని రాష్ట్రంగా ఉండాలన్నది కూటమి ఆకాంక్ష. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. గత నెలలో రాజోలు పర్యటనకు వెళ్లినప్పుడు సముద్రం పోటుతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఏ విధంగా సమస్యగా మారి కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయో చూశారు. మరో కొబ్బరి చెట్టు దెబ్బతినక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నా. ముక్కోటి ఏకాదశి రోజున శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్య తెలియజేసిన వెంటనే మనసుతో విని తక్షణం స్పందించి నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కోనసీమ రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు. సుబ్రహ్మణ్య షష్టి రోజు సమస్య తెలుసుకుని.. ముక్కోటి ఏకాదశి నాటికి పరిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శంకరగుప్తం నుంచి పాల్గొన్నారు. రూ. 20.62 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8.50 కిలోమీటర్ నుంచి 16.50 కిలోమీటర్ వరకు ద్వారా పూడిక తీత పనులు, డ్రెయిన్ మొదలైన ప్రాంతం నుంచి 14.50 కిలోమీటర్ వరకు ఇరువైపులా గట్లు పటిష్టపరచడం తదితర పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలన చేసేందుకు రాజోలు నియోజకవర్గం కేశవదాసు పాలెం వచ్చినప్పుడు మిగతా .. 2లో..

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం

### తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల వద్ద భక్తుల రద్దీ - తిరుమల శ్రీవారి ఆలయం వద్ద రద్దీ..

**విశ్వం వాయిస్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆల యంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారం భమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు, గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై



లక్ష్మణస్వామి దర్శనమిచ్చారు.

**తిరుమలలో వైకుంఠ ఏకాదశి.. ప్రముఖుల దర్శనం**

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ఘనంగా జరుగుతోంది. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు వైకుంఠ ద్వార తలుపులు తెరుచుకున్నాయి. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు. సినీ నటుడు నారా రోహిత్ దంపతులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, తదితరులు శ్రీవారి ఆశీస్సులు పొందారు.

**భద్రాచలంలో..**

విశాఖ జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా ప్రారంభమైంది. సింహాద్రి నాథుడు వైకుంఠ నారాయణుడి అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ అనువంశిక మిగతా .. 2లో..

## ప్రియాంక గాంధీ ఇంట వేడుక..

### కుమారుడి ఎంగేజ్‌మెంట్..



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, పారిశ్రామికవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బం ధంలోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆయన ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తు న్నాయి. తన స్నేహితురాలు అవీవా బేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం వీరిద్దరూ దిగిన ఫొటోను అవీవా తన ఇన్‌స్టా స్టోరీస్‌లో మిగతా .. 2లో..

## సమన్వయ లోపంతో దుర్గ గుడిలో విద్యుత్ అంతరాయం

### తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు - భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
### దుర్గగుడి ఘటనపై రాజకీయ విమర్శలు దురదృష్టకరం : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలోని దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.



విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో సుమారు 15 నిమిషాల పాటు విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై దేవాదాయ, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ అంతరాయం విషయం తన దృష్టికి రాగానే... యుద్ధప్రాతిపదికన మిగతా .. 2లో..



## భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కుదిర్చారంటూ.. రికీ గిల్‌కు అవార్డ్

**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ఇప్పటికే చాలాసార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిర్చారంటూ భారతీయ మూలాలున్న రికీ గిల్‌కు ట్రంప్ ప్రభుత్వం అవార్డు ఇచ్చి సత్కరించింది. డిస్టింగ్విష్డ్ యాక్షన్ అవార్డ్‌ను నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎన్ఎస్‌సీ) ఆయనకు అందించింది. ఈ రికీ గిల్.. ట్రంప్‌నకు ప్రత్యేక సహాయకుడిగా ఉన్నారు. యూనివర్సిటీ ఆఫ్ మిగతా .. 2లో..

తల్లీబిడ్డలు కొల్వలోకి

## దూకిన ఘటన..

### ఇద్దరి మృతదేహాలు లభ్యం



**గడివేముల, విశ్వం వాయిస్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో ఇటీవల ఓ మహిళ తన ఇద్దరు పిల్లలను శ్రీశైలం కుడి కాల్వ (ఎస్సార్బీసీ)లోకి తోసేసి ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఎస్సార్బీసీలో గల్లంతైన తల్లీబిడ్డల కోసం అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. మూడో రోజు మంగళవారం తల్లి ఎల్లా లక్ష్మి (23), పెద్ద కుమార్తె వైష్ణవి (2) మృతదేహాలు లభ్యమయ్యాయి. చిన్న కుమార్తె సంగీత (4 నెలలు) కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గడివేముల మండలం ఒండుట్ల గ్రామానికి చెందిన ఎల్లా లక్ష్మి, రమణయ్య నాలుగేళ్ల కిందట ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కుటుంబ సభ్యులు వ్యతిరేకించడంతో పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో నివాసం మిగతా .. 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

# ఇటు సంక్షేమ పథకాలు...అటు అభివృద్ధి పరుగులు

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా ప్రభుత్వ యంత్రాంగం అందిపుచ్చుకుంది. వివిధ రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడంతోపాటు... ప్రభుత్వం తీసుకున్న 23 పాలసీలతో దేశాన్ని ఆకర్షించే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం అద్భుత పనితీరు కనబరిచింది. ప్రముఖ ఎకనమిక్ టైమ్స్ దినపత్రిక అందించే ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025ను అందించింది. రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందనే విషయాన్ని చెప్పడానికి చంద్రబాబుకు దక్కిన ఈ అవార్డే నిదర్శనం.

**సంక్షేమానికి చిరునామాగా...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూనే ఉంది. 2025 ఏడాదిలో కూటమి ప్రభుత్వం చూపించిన ప్రగతి వేరే లెవల్ అని చెప్పాల్సిందే. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తల్లుల ఖాతాలో వేసింది. దీని ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందింది. ఇక స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది కూటమి ప్రభుత్వం. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తే... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు చేశారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల మేర ఖర్చు అయింది. ఇక దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఇక అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు మేలు జరిగింది. వారి ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ అయ్యాయి. దీపం%-%2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్‌లను మహిళలకు ఉచితంగా అందించారు. దీని కోసం రూ.2,684 కోట్లు ఖర్చు పెట్టారు... ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేపట్టారు. ఇక సామాజిక భద్రత ఫించన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు బద్దలు కొట్టుకుంటూ వెళ్తోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లను పంపిణీ చేశారు. అర లక్ష కోట్ల రూపాయల పంపిణీని పూర్తి చేసిన ఘనతను 2025వ సంవత్సరం దక్కించుకుని చరిత్రలో నిలిచిపోయింది. ఇక వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీంలను అమలు చేసింది కూటమి ప్రభుత్వం. మత్స్యకార భరోసా కింద ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ చేపట్టింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఏడాదికి ఒక్కో లబ్ధిదారుకు రూ.15,000... చొప్పున 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేసింది కూటమి సర్కార్. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు పంపిణీ చేపట్టారు. అలాగే ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు ఇచ్చారు. పురోహితులకు నెలకు రూ.15,000 వేతనం, నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాలను పెంచారు. ఇక జూనియర్ లాయర్‌లకు రూ.10,000 గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇవి కాకుండా... వివిధ వర్గాలను ఆదుకునేందుకు వారికి అండగా నిలిచేందుకు మరిన్ని పథకాలను అందుబాటులోకి తెచ్చారు. దీంట్లో భాగంగానే మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందించారు. మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందుతోంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపులు జరిగాయి. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం చేశారు. ఇక గత పాలకులు కనికరం లేకుండా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దు చేశారు. వాటిని పునరుద్దరించిన కూటమి ప్రభుత్వం... మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటిన్లు ఏర్పాటు చేసి... ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు పెట్టింది.

**కొలువుల జాతర... ఉద్యోగ నియామకాలు**

ఇక యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరపున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి సర్కార్ శ్రీకారం చుట్టడమే కాకుండా... ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించింది 15491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసింది.. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్ ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైసీపీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది పట్టణాభివృద్ధి శాఖ. ఇక గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో వేల కిలో మీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**చరిత్రను తిరగరాసేలా పారిశ్రామికాభివృద్ధి**

ఇక 2025 ఏడాదిలో ఏపీలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది... చరిత్రను తిరగరాసే దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా ఐటీ, ఏఐ డేటా సెంటర్ తదితర రంగాల్లో కీలక పెట్టుబడులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రాష్ట్రానికి మైక్రో సాఫ్ట్ తెచ్చి చంద్రబాబు అభివృద్ధికి బాటలు వేశారు. దాన్ని మరోసారి గుర్తుకు తెచ్చేలా ఈ ఏడాది విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ వచ్చింది. ఈ కలను సాకారం చేసే విషయంలో మంత్రి నారా లోకేష్ కీలక భూమిక పోషించారు. ఇవే కాకుండా... కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేలా మొత్తంగా 23 కొత్త పాలసీలను రూపొందించింది కూటమి ప్రభుత్వం. అలాగే పరిశ్రమలకు రాయితీల కోసం ఎస్క్రో ఖాతాలు తెరవాలనే నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల నిమిత్తం ఎస్క్రో ఖాతాలు తెరిచే తొలి రాష్ట్రంగా ఏపీ చరిత్రలో నిలిచిపోయింది. ఇక విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ ది మరో చరిత్ర అనే చెప్పాలి. ఈ సదస్సులో 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు రోడ్ మ్యాప్ సిద్దమైంది. ఇప్పటి వరకూ జరిగిన 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలకు ఆమోదం తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం. ఇక 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ పాలసీ వంటివి అభివృద్ధి పుంజుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇక ఈ ఏడాది విశాఖ రూపు రేఖలు మారి... అంతర్జాతీయ స్థాయి నగరంగా ఆవిర్భవించేందుకు బీజాలు పడ్డాయి. విశాఖను ఐటీ హబ్ చేసేలా గూగుల్ %-% రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్ కంపెనీల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపనలు జరిగాయి. విద్య, వైద్యం, రవాణా తదితర రంగాల్లో పరిశోధనలతో పాటు ఇతర అంశాల్లో వినియోగం కోసం ఏర్పాటు అవుతున్న అమరావతి క్వాటం వ్యాలీకి ఈ ఏడాదే అడుగులు పడ్డాయి. రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. ఈ స్థాయిలో కీలక నిర్ణయాలు తీసుకోవడం...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పారిశ్రామిక రంగానికి అనుకూలంగా పాలసీలు తీసుకురావడంతో సీఎం చంద్రబాబును ప్రతిష్టాత్మక ఎకనమిక్ టైమ్స్ అందించే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వరించింది. నాయుడు గిరీ అంటే ఏంటో సీఎం చంద్రబాబు చూపించారు. 2025లో కూటమి పనితీరు ఎంత అద్భుతంగా ఉందోనని చెప్పడానికి చంద్రబాబుకు వచ్చిన అవార్డే నిలువెత్తు నిదర్శనం.

**ప్రక్షాళన చేశారు... పరుగులు పెట్టిస్తున్నారు.**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి మెజార్టీ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. విద్యా వైద్య రంగాలు కుదేలయ్యాయి. ఇక దేవదాయ శాఖ, టీటీడీ వంటి వ్యవస్థలు అపవిత్రం చేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ఇలా అస్తవ్యస్తమైన వ్యవస్థలను...వివిధ శాఖలను ఈ ఏడాది దాదాపు గాడిలో పడ్డాయనే చెప్పాలి. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు తెచ్చారు. 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు ప్రారంభించారు. ఇక విశాఖలో యోగాంధ్ర నిర్వహణ ప్రపంచ రికార్డులను సృష్టించింది. విశాఖకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చింది. కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్ అయింది. అలాగే వైద్య రంగంలో సంస్కరణలు తెస్తూ... పేద వైద్య విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లను అందుబాటులో తెచ్చేలా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కీలక పంచాయతీ రాజ్ వ్యవస్థ గాడిలో పడింది. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అలాగే రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం చుట్టారు... మన గ్రామాల సత్తా చాటేలా ఈ గ్రామ సభలను నిర్వహించడంలో పవన్ కళ్యాణ్ చొరవ చూపారు. ఇక అడవి తల్లి బాట కార్యక్రమంతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణంపై పవన్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్ కల్పించే దిశగా పనులు జరుగుతున్నాయి. అలాగే పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు కల్పించారు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల చేశారు. 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ చేయడం ద్వారా కేంద్ర నిధులు రాష్ట్రానికి వచ్చేలా వెసులుబాటు కల్పించారు. ఇక రాష్ట్రానికి కుంకీ ఏనుగులు వచ్చాయి. దీంతో పాటు ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు అందించేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుని పవన్ ఈ ప్రాజెక్టుపై ఫోకస్ పెట్టారు. మొత్తంగా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో కూటమి సర్కారు అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది.

**సీమకు జలసిరులు... ధాన్య రాశులు... గృహప్రవేశాలు**

అలాగే 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి రికార్డు సృష్టించింది కూటమి ప్రభుత్వం. చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగు, తాగునీటిని ప్రభుత్వం అందించింది. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. ఇక పోలవరం పనుల్లో పురోగతి పరుగులు పెడుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులను వేగవంతం చేశారు. వేగంగా వెలిగొండ పనులను ప్రారంభించి... 2026లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రికార్డ్ స్థాయిలో ధాన్యాన్ని సేకరించారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం సేకరణ డబ్బులను జమ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ న్నుల ధాన్యం సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం... 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ చేసింది. ఇక మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం అందించింది. ఇలాంటి వివిధ రకాల చర్యల ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ చేరుకుంది. 11.28 శాతంగా నమోదు చేసుకుంది. అంతే కాకుండా... రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన మూల ధన వ్యయం కూడా పెరిగింది. అలాగే రెవెన్యూ రంగంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. నాలా చట్టం రద్దు చేశారు. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసింది. దీంతో పాటు 3 లక్షల ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించి... లబ్దిదారులకు ఇళ్ల తాళాలను ఈ ఏడాదే ప్రభుత్వం అందచేసింది. ఇక గేట్స్ ఫౌండేషన్, టాటా సౌజన్యంతో సంజీవని ప్రాజెక్టు కుప్పంలో పైలెట్ గా ఏర్పాటు చేశారు. ఇది భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు ఈ పథకం సంజీవనిగా మారనుంది. అలాగే డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీల వంటి వాటితో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చింది కూటమి ప్రభుత్వం. విద్యా వ్యవస్థలో పెనుమార్పులను తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను విద్యార్థులకు ఎలాంటి రాజకీయ నేతల బొమ్మలు లేకుండా అందచేశారు. ఇక టీచర్ల బదిలీలను పారదర్శకంగా చేపట్టి...ఆదర్శంగా నిలిచింది విద్యా శాఖ. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమాన్ని చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం.

**ఛార్జీలు తగ్గాయి... నేరాలూ తగ్గాయి..**

గత ప్రభుత్వం పీపీఏల రద్దుతో పూర్తిగా విద్యుత్ వ్యవస్థను నాశనం చేసింది. అలాంటి విద్యుత్ వ్యవస్థ ఈ ఏడాది గాడిన పడింది. విద్యుత్ ఛార్జీల పెంచుతూ... ప్రజలపై గత ప్రభుత్వం భారీ ఎత్తున ఆర్థిక భారాన్ని వేసింది. కానీ కూటమి ప్రభుత్వం తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసింది. దీంతో విద్యుత్ ఛార్జీలు కొంత మేర తగ్గాయి. ఇదే కాకుండా... విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు చేపట్టింది కూటమి ప్రభుత్వం. ఇక క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ %-% బీసీలకు రూ.20 వేల అదనపు సాయం అందించనుంది ప్రభుత్వం. ఇక వైసీపీ ప్రభుత్వం క్రైమ్ రేట్ గరిష్టంగా ఉండేది. కానీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో క్రైమ్ రేట్ తగ్గింది. నేరాలకు శిక్షలు పడ్డాయి. గంజాయి-డ్రగ్స్ అరికట్టేలా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఇది చాలా వరకు సక్సెస్ అయింది. ఇక స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4 వంటి వాటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్లుగా అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. కీలకమైన పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు దక్కింది. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు ప్రారంభమయ్యాయి. ఇక కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ దాదాపు 90 కేంద్ర పథకాలు పునరుద్దరించారు. కేంద్రం, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ నిలబడింది. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11440 కోట్లతో కేంద్రం ఊతమిచ్చింది. దీంతో లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వచ్చాయి. ఇక ఈ ఏడాది చివర్లో కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజామోదం లభించింది. దీంతో 26 నుంచి 28కి ఏపీలో జిల్లాల సంఖ్య పెరగనుంది.

**2026లో ఘనమైన లక్ష్యాలు**

ఇక 2026వ ఏడాదిలో కూడా ఘనమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంది కూటమి ప్రభుత్వం. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను వీలైనంత ఎక్కువ స్థాయిలో పరిష్కరించాలని, వివాదాల్లేని భూములను రైతులకు, భూ యజమానులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజలకు మరింతగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతోపాటు... సంపద సృష్టి, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలపై దృష్టిపెట్టేలా కూటమి ప్రభుత్వం నూతన ఏడాదివైపు ముందడుగు వేస్తోంది.

# కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది

తలలు వాల్చిన కొబ్బరి తోటలు చూస్తే బాధ కలిగింది. రెండు దశాబ్దాల రైతుల ఆవేదన స్వయంగా విన్నాను. సుమారు లక్షన్నర చెట్లు మోడుబారిపోయిన విషయం తెలుసుకుని కలత చెందాను. కొబ్బరి తోటలు లేని కోనసీమను ఊహించలేం. అక్కడ పరిస్థితి చూసి తిరిగి వచ్చిన వెంటనే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లా. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ అవసరం అని వివరించా. ఆయన సకాలంలో స్పందించి ఈ రోజున 35 రోజుల్లోపే రూ. 20.77 కోట్లు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన పనులు ప్రారంభించే అవకాశం కల్పించారు.

**డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించాలి**

డ్రెయిన్ ఆధునికీకరణ చేయడంతో పాటు డ్రెయిన్ ఆక్రమణలు ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. శంకరగుప్తం డ్రెయిన్ లో 250 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి. నవంబర్ 26న కేశవదాసుపాలెంలో పర్యటించినప్పుడు తక్షణ ఉపశమన చర్యల ఆవశ్యకతను గుర్తించాం. ఫైలు ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ముందు ఉంచాం. ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయించేందుకు నిధుల సమస్య ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగాం. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

**నాడు కౌలు రైతుల కుటుంబాలకు భరోసా..**

పది మందికి అన్నం పెట్టే రైతుకు కష్టం వస్తే చాలా బాధ కలుగుతుంది. గతంలో ఒక ముక్కోటి ఏకాదశి రోజున నాదెండ్ల మనోహర్ కౌలు రైతుల ఆత్మహత్యల అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ రోజున కౌలు రైతుల కుటుంబాలకు ఎంత మేరకు సహాయం చేయగలం, వారి బతుకులకు భరోసా ఇవ్వాలని ఆలోచన నుంచే కౌలు రైతు భరోసా యాత్ర అనే గొప్ప కార్యక్రమం మొదలయ్యింది. అదే రోజు ఓ సినిమా ఒప్పుకొని, అప్పుడు వచ్చిన అడ్వాన్స్ డబ్బు రూ. 5 కోట్లను కౌలు రైతుల కోసం ఇచ్చేసి కౌలు రైతు భరోసా యాత్ర ప్రారంభించాం. మరికొందరు దాతల సహకారంతో ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులను ఆదుకోగలిగాం.

**రైతుల కోసం ఎన్నో చేస్తున్నాం**

కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో చేస్తుంది. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం. ఆ దిశలోనే ఇప్పుడు శంకరగుప్తం డ్రెయిన్ కి రూ. 20.77 కోట్లతో ఊపిరిపోయబోతున్నాం. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకీకరణతో వందలాది మంది కొబ్బరి రైతులకు ఉపసమనం కలుగుతుంది. ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా.. భవిష్యత్తు నష్టాన్ని నివారించేందుకు ఆధునికీకరణ పనులు ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమానికి సహకరించిన జలవనరులశాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారికి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు సుమారు రూ. 4 వేల కోట్లు అవసరం అని గత పర్యటనలో అధికారులు చెప్పారు. కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదలశాఖ నిపుణులుబి.సి. రోశయ్య రిపోర్టుపై అధ్యయనం చేస్తున్నాం. నివేదిక వచ్చిన వెంటనే మంత్రివర్గంలో చర్చించి డ్రెయిన్ల ఆధునీకరణ అంశాన్ని ముందుకు తీసుకువెళ్తాం. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, ముఖ్యంగా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ ఇంట వేడుక..

పంచుకున్నారు. తర్వాత అదే ఫొటోను 'హైలైట్స్' సెక్షన్‌లో ఉంచారు. దీంతో వీరి ఎంగేజ్‌మెంట్ వార్తలకు ఇది మరింత బలం చేకూర్చినట్లయ్యింది. రేహాన్-అవీవా ఏడేళ్లుగా స్నేహితులు. ఇటీవల అవీవా ముందు రేహాన్ పెళ్లి ప్రతిపాదన తీసుకురాగా.. దానికి ఆమె ఆమోదించినట్లు సమాచారం. వీరి ప్రేమ బంధాన్ని ఇరు కుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిపించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే దీనిపై గాంధీ, వాద్రా కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అవీవా కుటుంబసభ్యులు దిల్లీకి చెందినవారని, వాద్రా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలున్నాయని సమాచారం. రేహాన్ వాద్రా విజువల్ ఆర్టిస్ట్. వైల్డ్‌లైఫ్, స్ట్రీట్, కమర్షియల్ ఫొటోగ్రఫీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో దిల్లీలోని బికనేర్ హౌస్‌లో 'డార్క్ పర్సెప్షన్' పేరుతో తన తొలి ఎగ్జిబిషన్ నిర్వహించారు. అవీవా కూడా ఫొటోగ్రాఫర్. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి జర్నలిజం అండ్ కమ్యూనికేషన్స్ పూర్తి చేశారు. ఓ ఫొటోగ్రఫిక్ స్టూడియో, ప్రొడక్షన్ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం

ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పి.గణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు.

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటుడు చిరంజీవి, ఆయన కుటుంబ సభ్యులు, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్లా, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా, సినీనటుడు నారా రోహిత్ దంపతులు, క్రికెటర్ తిలక్ వర్మ, సినీ నిర్మాత డీవీవీ దానయ్య తదితరులు దర్శించుకున్నారు.

# దూకిన ఘటన..

ఉన్నారు. కొంత కాలం తర్వాత కుటుంబ సభ్యులు వారిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. వారికి ఇద్దరు కుమార్తెలు వైష్ణవి, సంగీత ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఆమె పిల్లలతో సహా కాల్వలోకి దూకింది.

# భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కుదిర్చారంటూ.. రికీ గిల్‌కు అవార్డ్

కాలిఫోర్నియా నుంచి ఆయన న్యాయశాస్త్ర పట్టా పొందారు. ఎన్ఎస్సీలో భారత్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సహా దక్షిణ, మధ్య ఆసియాకు సీనియర్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, ఇందులో మధ్యవర్తి ఎవరూ లేరని వెల్లడించింది. అయినా సరే ట్రంప్ క్రెడిట్ తీసుకోవడం ఆపడం లేదు. తన వ్యాఖ్యలను సమర్థించుకునేలా రికీ గిల్‌కు అవార్డు ప్రదానం చేయడం గమనార్హం.

# మరో 11 ప్రత్యేక రైళ్లు

3 ఏసీ, స్లీపర్ కోచ్‌లతో పాటు సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంటాయయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా రైళ్లకు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని పేర్కొంది

# సమన్వయ లోపంతో దుర్గ గుడిలో విద్యుత్ అంతరాయం

విద్యుత్ సరఫరా పునరుద్ధరిచామని వెల్లడించారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యుల మీద చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి ఉద్ఘాటించారు. జనవరి 6,7 తేదీలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మరోసారి దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ చిన్న పొరపాటును పట్టుకొని రాజకీయ విమర్శలు చేయడం తగదని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. ప్రతీ చిన్న విషయాన్ని కూడా రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. సనాతన ధర్మానికి మాత్రమే కాకుండా ఏ ధర్మానికైనా.. కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడం ఎంతో సంతోషదాయకమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ.. జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు. పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపినట్లు పేర్కొన్నారు. 2012 నుంచి అద్దంకి రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతుండగా... కూటమి ప్రభుత్వంలో సాకారమైనట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. అద్దంకిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు మంత్రి వర్గ ఉపసంఘానికి మంత్రి గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు.

# కంచె వేయలేకపోతున్నాం : అమిత్ షా

అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా అన్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

### దేశవ్యాప్తంగా అన్ని వైట్ బోర్డ్ వాహనాలు నడిపే వారందరికీ

# ఆర్టీవో కొత్త నోటీసు, కొత్త రూల్స్..!






**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రాంతీయ రవాణా కార్యాలయం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వైట్ బోర్డ్ వాహన యజమానులకు ఒక కొత్త నోటీసు జారీ చేసింది, వాణిజ్య లేదా వ్యాపార ప్రయోజనాల కోసం వారి వాహనాలను ఉపయోగించకుండా వారిని హెచ్చరిస్తోంది . ప్రయాణీకుల రవాణా, డెలివరీ సేవలు మరియు అనధికార రైడ్-షేరింగ్ వంటి కార్యకలాపాల కోసం ప్రవేటు కార్లు, బైక్‌లనుదుర్వినియోగం చేయడం గణనీయంగా పెరిగిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోబడింది.మోటారు వాహనాల చట్టం ప్రకారం, తెలుపు నంబర్ ప్లేట్లు వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే ఉద్దేశించబడ్డాయి, అయితే పసుపు నంబర్ ప్లేట్లు వాణిజ్య కార్యకలాపాలకు తప్పనిసరి . స్పష్టమైన చట్టపరమైన సరిహద్దులు ఉన్నప్పటికీ, చాలా మంది వాహన యజమానులు చట్టవిరుద్ధంగా డబ్బు సంపాదించడానికి లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. అటువంటి ఉల్లంఘనలపై దేశవ్యాప్తంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్టీవో ఇప్పుడు ప్రకటించింది. వైట్ బోర్డ్ వాహనాల దుర్వినియోగం పెరుగుతోంది. వ్యాపార కార్యకలాపాల కోసం ప్రైవేట్ వాహనాలను చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తున్న ధోరణి పెరుగుతున్నట్లు రవాణా అధికారులు గమనించారు.

**వాటిలో..**

అనధికార టాక్సీ లేదా అద్దె సేవలను నడపడం, ఆహారం, కిరాణా సామాగ్రి మరియు పార్శిళ్లను డెలివరీ చేయడం, రైడ్-షేరింగ్ యాప్‌ల కోసం ప్రయాణీకులను పికప్ చేయడం, వాణిజ్య అనుమతులు లేకుండా రవాణా సేవలను అందించడం, ఈ దుర్వినియోగం చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టాలను కూడా కలిగిస్తుంది, ఎందుకంటే వాణిజ్య పన్నులు, పర్మిట్లు మరియు అధిక బీమా ప్రీమియంలు నివారించబడతాయి. అంతేకాకుండా, చట్టబద్ధమైన వాణిజ్య వాహనాలు క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ తనిఖీలు, ఉద్గార పరీక్షలు మరియు మెరుగైన బీమా కవరేజీకి లోనవుతాయి, వీటిని ప్రైవేట్ వాహనాలు తరచుగా దాటవేస్తాయి. ఇటువంటి పద్ధతులు ప్రయాణీకులకు మరియు ఇతర రోడ్డు వినియోగదారులకు తీవ్రమైన భద్రతా ప్రమాదాలను కలిగిస్తాయని ఆర్టీవో పేర్కొంది. సోషల్ మీడియా ప్రమోషన్లు ఇప్పుడు ఆర్టీవో పరిధిలోకి వస్తాయి. ఆర్టీవోకి ఒక ప్రధాన ఆందోళన ఏమిటంటే, వైట్-బోర్డ్ వాహనాలను ఉపయోగించి అక్రమ రవాణా సేవలను ప్రోత్సహించే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు మరియు వ్లాగర్ల సంఖ్య పెరుగుతోంది . అనేక రీల్స్ మరియు చిన్న వీడియోలు ప్రైవేట్ కార్లను టాక్సీలు లేదా డెలివరీ వాహనాలుగా ఉపయోగిస్తున్నట్లు బహిరంగంగా చూపుతాయి, ప్రజలను తప్పుదారి పట్టిస్తాయి. ఆన్‌లైన్‌లో చట్టవిరుద్ధ రవాణా సేవలను ప్రోత్సహించడం కూడా శిక్షార్హమైన నేరమని అధికారులు స్పష్టం చేశారు . రవాణా శాఖ, సైబర్ పర్యవేక్షణ బృందాలతో కలిసి, ఇప్పుడు అలాంటి కంటెంట్‌ను చురుకుగా ట్రాక్ చేస్తుంది. చట్టవిరుద్ధ వాహన వినియోగాన్ని ప్రచారం చేయడం లేదా ప్రోత్సహించడం వంటివి గుర్తించబడిన వారు చట్టపరమైన మరియు సైబర్ చర్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆర్టీవో యొక్క కఠినమైన కార్యాచరణ ప్రణాళిక వివరించబడింది. ఈ చట్టవిరుద్ధమైన పద్ధతిని ఆపడానికి, దేశవ్యాప్తంగా అమలు చేయబడే బలమైన అమలు చర్యలను ఆర్టీవోప్రకటించింది:

**1. శాశ్వత ఆర్‌సి రద్దు**

వాణిజ్య ప్రయోజనాల కోసం తెల్లబోర్డు వాహనాన్ని ఉపయోగిస్తున్నట్లు గుర్తిస్తే, దాని రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ శాశ్వతంగా రద్దు చేయబడవచ్చు.

**2. డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్**

నిబంధనలను ఉల్లంఘించిన డ్రైవర్లు తమ డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం వంటి ప్రమాదాలకు గురవుతారు , దీని వలన వారు చట్టబద్ధంగా ఏ వాహనాన్ని నడపకుండా నిరోధించబడతారు.

3. భారీ జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు

మోటారు వాహనాల చట్టం కింద నేరస్థులు భారీ జరిమానాలను ఎదుర్కోవలసి ఉంటుంది మరియు పదే పదే ఉల్లంఘనలు చేస్తే కోర్టు కేసులు పడే అవకాశం ఉంది.

**4. ఆన్‌లైన్ ప్రమోషన్‌పై చర్య**

సోషల్ మీడియాలో ప్రైవేట్ వాహనాలను ఉపయోగించి అనధికార రవాణా సేవలను ప్రచారం చేసే ఎవరైనా చట్టపరమైన నోటీసులు, జరిమానాలు లేదా ఖాతా పరిమితులను ఎదుర్కోవలసి ఉంటుంది .

ఈ ఆర్టీవో నిర్ణయం ఎందుకు ముఖ్యమైనది

రవాణా వ్యవస్థలో న్యాయమైన, భద్రత మరియు చట్టపరమైన సమ్మతిని పునరుద్ధరించడం ఈ కొత్త ఆర్టీవో నోటీసు లక్ష్యం.

**మెరుగైన రోడ్డు భద్రత**

వాణిజ్య వాహనాలు కఠినమైన భద్రతా నిబంధనలను పాటిస్తాయి, వీటిలో క్రమం తప్పకుండా తనిఖీలు మరియు అధిక బీమా కవరేజ్ ఉన్నాయి. ప్రైవేట్ వాహనాల అక్రమ వాణిజ్య వినియోగం రహదారి భద్రతను దెబ్బతీస్తుంది.

**ప్రభుత్వ ఆదాయ రక్షణ**

ప్రైవేట్ వాహనాలను అనధికారికంగా ఉపయోగించడం వల్ల రోడ్డు పన్ను, పర్మిట్లు, ఆర్టీవో నష్టపోతాయి. కఠినమైన అమలు కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి పొందడంలో సహాయపడుతుంది.

**లీగల్ ఆపరేటర్లకు మద్దతు**

పసుపు బోర్డు వాహన యజమానులు పర్మిట్లు, బీమా మరియు నిబంధనలకు అనుగుణంగా భారీగా పెట్టుబడి పెడతారు. కొత్త నియమాలు వారికి న్యాయమైన పోటీని నిర్ధారిస్తాయి.

రైడ్-షేరింగ్ సేవల మెరుగైన నియంత్రణ

రిజిస్టర్ చేయని వాహనాలను ఉపయోగించే యాప్‌లు మరియు సేవలు ఇప్పుడు నిశితంగా పరిశీలించబడతాయి.

వాహన యజమానులకు ముఖ్యమైన మార్గదర్శకాలు జరిమానాలు మరియు చట్టపరమైన ఇబ్బందులను నివారించడానికి, వైట్‌బోర్డ్ వాహన యజమానులు గుర్తుంచుకోవాలి:

తెల్లటి నంబర్ ప్లేట్లు వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే. వాణిజ్య వినియోగానికి పసుపు బోర్డు మరియు చెల్లుబాటు అయ్యే అనుమతి అవసరం. అద్దె, టాక్సీ లేదా డెలివరీ పనుల కోసం ప్రైవేట్ వాహనాలను ఉపయోగించడం చట్టవిరుద్ధం. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధమైన వాడకాన్ని ప్రోత్సహించడం జరిమానాలకు దారితీస్తుంది. మీ వాహన రిజిస్ట్రేషన్ దాని వినియోగానికి సరిపోలుతుందని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి. తాజా ఆర్టీవో నోటీసు భారతదేశం అంతటా వాహన యజమానులకు బలమైన మరియు స్పష్టమైన సందేశాన్ని పంపుతుంది . వాణిజ్య ప్రయోజనాల కోసం వైట్-బోర్డ్ వాహనాలను దుర్వినియోగం చేయడాన్ని ఇకపై సహించము. ఆర్‌సి రద్దు, లైసెన్స్ సస్పెన్షన్ మరియు చట్టపరమైన చర్యలు వంటి జరిమానాలతో, సమ్మతి ఇప్పుడు గతంలో కంటే చాలా ముఖ్యమైనది. వాహన యజమానులు ఇబ్బందులను నివారించడానికి ఆర్టీవో నియమాలను ఖచ్చితంగా పాటించాలి, అయితే నిజమైన మరియు చట్టాన్ని గౌరవించే ఆపరేటర్లు న్యాయమైన, పారదర్శకమైన మరియు సురక్షితమైన రవాణా వ్యవస్థ నుండి ప్రయోజనం పొందుతారు.

### హిందూ సమ్మేళన కరపత్రం విడుదల



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, చింతూరులో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేసారు. సమితి కరపత్రాన్ని స్థానిక విగ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారంనాడు సంతపకల మైదానంలో కార్యక్రమం జరుగుతుందని విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వక్తగా బొమ్మా రెడ్డి రమణి, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు జేఏసీ సభ్యులు ఎస్.పి అర్జీ సమర్పణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిపించాలని, అందుకు పోలీసు డిపార్ట్మెంట్ తరపు నుంచి తమకు సహకరించాలని వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నర్సింహకిషోర్ ను కలిశారు. సోమవారం పీజీఆర్ఎస్ (గ్రీవెన్స్ లో భాగంగా ఎస్పీని కలిసిన జేఏసీ తమ గోడును వినిపించుకున్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న పరిణామాలను సీనియర్ జర్నలిస్టులు వివరించారు. త్వరలోనే ప్రెస్ క్లబ్ వద్ద దీక్ష చేపట్టనున్నామని అందుకు పోలీసు డిపార్ట్మెంట్ తరపునుంచి అనుమతి కావాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ ప్రజలకు ఇబ్బంది లేక పోరాటం దీక్ష చేసుకోవచ్చని భరోసాని కల్పించారు. ఈ కార్యామంలో జె. ఎ. సి సభ్యులు వర్కింగ్ జర్నలిస్ట్, సీనియర్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

### జమీందార్ మెట్టపై శివరాముని పూజలు

**- పలువురు ప్రముఖులు హాజరు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం జమీందార్ మెట్ట నాసా అపార్ట్మెంట్ ఆవరణలో వేంచేసిన శ్రీ భూనీలా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ము లో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకొళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం పూజలు చేశారు. రాజమహేంద్రవరం ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా ఆశీర్వదించాలని శివరాముడు ఈ సందర్భంగా వేడుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయ కమిటీ ఆలయాన్ని సర్వాంగా సుందరము గా అలంకరించారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు,మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు,టీడీపీ నేత గన్ని కృష్ణ తదితరులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ శర్మ, వెంకటరావు, మగాపు శ్రీనివాస్, వంకాయల శ్రీనివాస్,జాగు సతీష్ పద్మ విజయ ఆలయ పూజారి రంగాచార్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### సామాజిక సేవను గుర్తించి అవార్డు అందుకున్న జయశ్రీ

**రతన్ టాటా బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు బహుకరణ**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం స్థానిక పాకాల చిత్తూరు జిల్లాలో మ్యాక్స్ గ్రూప్ ఆఫ్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో జరిగిన రతన్ టాటా జయంతిని పురస్కరించుకొని బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థకు రతన్ టాటా బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు 2025 బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తాతపూడి జై శ్రీకి అందజేశారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ 2025కు గాను చేసిన సామాజిక సేవ కార్యక్రమాలకు కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగిందని తెలిపారు. తాతపూడి జై శ్రీ మాట్లాడుతూ మేము చేసిన సామాజిక సేవను గుర్తించి మాకు అవార్డును ప్రకటించినందుకు తన తరపున సమస్త తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాప్రస్తావన ట్రస్ట్ కె అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లయ్స్ ఎన్జీవో సెక్రటరీ కె వి రాఘవులు, ఆర్ టి.డి ఎం ఆర్. ఓ డి టి చిన్నబ్బ, ఎన్జీఓ కన్సల్టెంట్ రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఎన్జీవో మహిళలు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు నేడే అందనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక్కరోజు ముందే ఫించన్ల పంపిణీ**

**రాయవరం ఎంపీడీవో కీర్తి స్పందన**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాయవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కీర్తి స్పందన మంగళవారం వారం ప్రకటన ద్వారా తెలిపారు. ఒక్కరోజు ముందుగానే అనగా డిసెంబర్ 31 బుధవారం ఉదయమే పింఛన్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాయవరం మండల వ్యాప్తంగా 9,924 మంది పింఛను లబ్ధిదారులకు గానూ సుమారు రూ.4,26,59,500/- ను అధికారులు పంపిణీ చేస్తారని, అందుబాటులో లేని ప్రజలకు జనవరి 2 శుక్రవారం పింఛన్లు అందజేస్తామని వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

### ఎమ్మెల్యే ఆదిరెడ్డిని కలిసిన ఏపీపీసీ సభ్యులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఫార్మశీ కౌన్సిల్ సభ్యులు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని బుధవారం ఉదయం తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మద్దతు ఇచ్చిన ఆరుగురు అభ్యర్ధులు ఘన విజయం సాధించారు.ఈ నేపధ్యంలో ఆరుగురు సభ్యులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారందరినీ ఆయన సత్కరించారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్ల తరువాత జరిగిన ఏపీ ఫార్మశీ కౌన్సిల్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ బలపరిచిన ఆరుగురు విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఫార్మసీ రంగం అభివృద్ధికి, ఫార్మసిస్టుల హక్కుల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో 44 మంది పోటీపడ్డారని సభ్యులు ఆదిరెడ్డి వాసు కి ఏపీపీసీ సభ్యులు వివరించారు. అత్యధిక ఓట్లు సాధించిన ఆరుగురు సభ్యులు 2025-29 కాలానికి ఏపీ ఫార్మశీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన సభ్యులు డాక్టర్. డి. నరేంద్ర, వి.ఎస్. కల్యాణ చక్రవర్తి మరియు వి జె ఎస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ సెక్రటరీ %c% కరెస్పాండంట్ డాక్టర్ ఎన్వివి జగన్ మోహన్ రెడ్డి,తూర్పు గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ శ్రీనివాస్, సెక్రటరీ పి గణపతి, ట్రెజరర్ కె శ్రీనివాస్, జిల్లా అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ కృష్ణ చైతన్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జె రామకృష్ణ, పి నాగేశ్వరరావు, టివిజె మోహనరావు, శ్రీరామప్రసాద్ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.

**కృష్ణ చైతన్య ఆశ్రమంలో**

### ముక్కోటి ఏకాదశి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య మిషన్ ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచి భారీగా తరలివచ్చారు. భక్తి కంకణ వన మహారాజ్ స్వామివారికి విశేష హారతులు ఇచ్చారు. మంగళవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆశ్రమ ఇన్ ఛార్జ్ హరిదాసు బ్రహ్మచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కృష్ణ భగవానుడిని కోరుకున్నట్టు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీకృష్ణ చైతన్య మిషన్ ఆశ్రమంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### పలువురి ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసిన కంబాల శ్రీనివాసరావు

**నూతన, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, రామసేన 2026 డైరీలు, క్యాలెండర్లు పంపిణీ**



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తూర్పుగోదావరి జిల్లాలోని పలువురి ప్రజా ప్రతినిధులు, అధికారులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలిత రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. రామసేన (2026) డైరీ, క్యాలెండర్ ను, అందజేసారు. అనంతరం రాజమండ్రి మాజీ డిప్యూటీ మేయర్, టిడిపి నాయకులు వాసురెడ్డి రాంబాబు, బాబీ, తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, కోరుకొండ డిఎస్పీ శ్రీకాంత్, రాజానగరం సీఐ వీరయ్య గౌడ్, ఎస్సైలు నారాయణమ్మ, సత్యనారాయణ, శ్రీ కుమార్ లను మర్యాద పూర్వంగా కలిసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, రామసేన 2026 డైరీ, క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, చింతల కన్నారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, అంబటి శ్రీను, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

**మద్యం ఏరులై పారుతుంటే..**

### బ్రతుకులు రోడ్డున పడుతున్నాయి

**విచ్చలవిడి మద్యం విక్రయాలను నివారించాలి**

**ఐద్వా, జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి డిమాండ్**

**ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేత**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం విక్రయాల కారణంగా సామాన్య ప్రజల ప్రాణాలు, మహిళల భద్రత గాలిలో దీపంలా మారుతున్నాయని, ఈ కారణంగా జిల్లా యంత్రాంగం స్పందించి డిసెంబర్ 31, జనవరి 1 తేదీలలో మద్యం షాపులను పూర్తిస్థాయిలో మూసివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఆదిలక్ష్మి డిమాండ్ చేస్తూ, రామచంద్రపురం ఎక్సైజ్ కార్యాలయం లోని అధికారులకు ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ఏటా నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం ఏరులై పారుతోందని, మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాల యజమానులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళల్లో మద్యం సేవించి వీధుల్లో ఆకతాయిలు చేసే రచ్చ వల్ల మహిళలు, పిల్లలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, మహిళలపై వేధింపులు, అల్లర్లు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాఆరోగ్యం, సామాజిక భద్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలు, బార్లు గ్రామాల్లోని బెల్ట్ షాపులను ఈ మూడు రోజుల పాటు మూసివేస్తూ డ్రైడేను పాటించాలని జిల్లా కలెక్టర్ తదితర అధికారులు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల జరిగే అనర్థాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, సామాజిక బాధ్యతతో ఈ నిర్ణయం తీసుకోవాలని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆమె వెంట ఐద్వా జిల్లా ట్రెజరర్ సి.హెచ్ సత్యవేణి, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

బుధవారం, 31 డిసెంబర్ 2025
www.viswamvoice.com






# 2025 వార్షిక సంవత్సర నేర సమీక్ష నివేదిక

## పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పి రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం 2025 వార్షిక సంవత్సర నేర సమీక్ష నివేదిక మీడియా సమావేశం లో వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా. 2024వ సంవత్సరములో 6747 కేసులు నమోదు అవ్వగా, 2025 వ సంవత్సరంలో 8393 కేసులు నమోదు అయినవి. గత సంవత్సరముతో పోలిస్తే 1646 కేసులు పెరిగినవి. కేసులు నమోదు పెరగడానికి గల కారణం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో బాగంగా 3500 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం, వీటిని మినహాఇస్తే గత సంవత్సరం తో పోలిస్తే 14 శాతం క్రైమ్ రేట్ తగ్గినది, దీనికి కారణం ముందస్తుగా నేరములు జరగకుండా అన్నీ విదాలు గా చర్యలు తీసుకోవటం వలన అని తెలిపారు. (పి జి ఆర్ ఎస్)ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను 2224 పిటిషన్లు రాగా వాటిలో 2120 ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరించడం జరిగినది, మిగిలిన 104 ఫిర్యాదుల పరిష్కరించవలసి ఉంది. 2025 సంవత్సరంలో వాట్సాప్ ద్వారా 13 ఫిర్యాదులు అందగా, వాటిలో 02 ఫిర్యాదులను కేసులుగా (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేయడం జరిగింది. మిగిలిన 11 ఫిర్యాదులు పరిష్కరించడం జరిగింది.2025 సంవత్సరానికి గాను 112 కాల్ ద్వారా 9096 ఫిర్యాదులు అందగా, వాటిలో 9012 ఫిర్యాదులు పరిష్కరించి మిగిలిన 84 ఫిర్యాదులను కేసులుగా నమోదు చేయడం జరిగింది. 2025 సంవత్సరములో సి ఈ ఐ ఆర్ ద్వారా మొత్తం 550 పోగొట్టుకున్న / చోరి అయిన రూ.1,10,00,000/- విలువ చేసే సెల్ ఫోన్లు రికవరీ చేసి భాదితులకు ఇవ్వడం జరిగినది.2024 వ సంవత్సరములో 9 హత్య కేసులు నమోదు కాగా, 2025 సంవత్సరములో 13 హత్య కేసులు నమోదు అయినవి. ఈ సంవత్సరంలో నమోదు అయిన 13 కేసులలో 3 కేసులు వివాహేతర సంబంధాలుగాను, 3 కేసులు కుటుంబ కలహాలు గాను, 2 కేసులు చిన్నపాటి వివాదాల వలన మిగిలిన 5 కేసులు ఇతర కారణాలు గాను నమోదు అయినవి. గతం తో పోలిస్తే హత్య కేసుల స్వల్పంగా పెరిగినప్పటికి అన్నీ కేసులు చేదించి ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.2024వ సంవత్సరములో 416 దొంగతనం కేసులు నమోదు అవ్వగా, 2025 వ సంవత్సరములో 439 కేసులు నమోదు అవ్వడం జరిగినది. దొంగతనం కేసులు స్వల్పగా పెరిగినవి, దీనికి కారణం మోటార్ సైకిల్ దొంగతనలు ఎక్కువగా నమోదు కావడం. ఈ సంవత్సరము నమోదు అయిన మొత్తం కేసులలో 240 కేసులు ఛేదించి, పోగొట్టుకున్న రూ.1,66,87,700/-రికవరీ చేయడం జరిగినది. ప్రజలకు ఈ సదర్భంగా విజ్ఞప్తి చేయునది ఏమనగా మోటార్ సైకిల్ లను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయకుండా భద్రత కలిగిన ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయవలెను అని, ప్రజలు ఊర్లకు వెల్లిపోయేటప్పుడు విలువైన ఆభరణాలు, నగదు బ్యాంక్ లాకర్స్ లో భద్రపరచు కొవలసినదిగా, పోలీస్ వారు కల్పిస్తున్న ఎల్ హెచ్ఎంఎస్ సదుపాయాన్ని వినియోగించుకో వలసినదిగా కోరుచున్నాము. 2024వ సంవత్సరానికి గాను 680 కేసులు నమోదు అవ్వగా, 2025 వ సంవత్సరానికి గాను 642 కేసులు నమోదు అవ్వడం జరిగింది. గతం తో పోలిస్తే కేసులు తక్కువగా నమోదు కావడం జరిగినది. జిల్లాలో ప్రతిష్టత్మకంగా డివిజన్ వారీగా శక్తి టీమ్ లను ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, ఈవ్ టీసింగ్ జరుగకుండా స్కూల్, కాలేజీ ల వద్ద నిఘా ఏర్పాటుచేయడం, మహిళలపై జరిగిన నేరాలలో దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి, త్వరిత గతిన కోర్టు లలో విచారణ జరిగి ముద్దాయిలకు శిక్షలు పడే విదంగా చేయడం.

మహిళల పై జరిగిన నేరాలలో దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి త్వరిత గతిన కోర్టులలో విచారణ జరిగి ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా చేయడం జరిగింది. శిక్ష పడిన ముఖ్యమైన కేసులు.

1) అయినవిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై జరిగిన నేరమునకు గాను కాకినాడ కోర్ట్ లో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఐదువేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది

2) అయినవిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై జరిగిన నేరమునకు గాను కాకినాడ కోర్టులో ముద్దాయికి 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 11వేల రూపాయల జరిమాన విధించడం జరిగింది

3) అంబాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళపై జరిగిన నేరమునకు గాను ఏడిజె కోర్ట్ రాజమహేంద్రవరం వారు ముద్దాయికి 10 సంవత్సరాలు కఠిన కారాగర శిక్ష 5000 రూపాయలు జరిమాన విధించడం జరిగింది

4) ఐ పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళపై జరిగిన నేరం నేరమునకు గాను ఏడిజె కోర్టు రాజమహేంద్రవరం వారు ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఐదువేల రూపాయలు జరిమానా విధించడం జరిగినది.

5) అయినవిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై జరిగిన నేరమునకు గాను పోక్సో కోర్ట్ కాకినాడ వారు ముద్దాయికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది.

గత సంవత్సరం 2159 కేసులలో శిక్షలు పడగా,ఈ సంవత్సరం మొత్తం 4342 కేసులలో శిక్ష పడడం జరిగినది. గత సంవత్సరం తో పోలిస్తే కన్విక్షన్ రేటు బాగా పెరిగింది. 2024 సంవత్సరంకు గాను 3165 కేసుల్లో లోక్ అదాలత్ లో పరిష్కారం జరగగా 2025 సంవత్సరానికి గాను 8041 కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగింది.

2024 సంవత్సరానికి గాను 58 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అవ్వగా. 2025 సంవత్సరానికి గాను 49 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయడం జరిగినది. గతంతో పోల్చుకుంటే 15% ఎస్సీ ఎస్టీ కేసులు తక్కువ నమోదు అయినవి.

2024వ సంవత్సరములో రోడ్డు ప్రమాదల కేసులు 572 కాగా వాటిలో 185 మంది మృతి చెందగా, 606 మంది గాయపడినారు. 2025 వ సంవత్సరములో 612 రోడ్డు ప్రమాదముల కేసులు నమోదు అవ్వగా అందులో 242 మంది మృతి చెందగా, 620 మంది గాయపడినారు. గత సంవత్సరం తో పోలిస్తే రోడ్డు ప్రమాదముల సంఖ్య స్వల్పంగా పెరిగినది.

రోడ్డు నిబందనలు అతిక్రమించే వారిపై చలానాలు విధించడం, తాగి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం, బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రదేశములలో తగు చర్యలు తీసుకుని ప్రమాదములు జరగకుండా నివారించడం, పోలీసు నిఘా, స్టాప్ వాష్ అండ్ గో, వంటి వినూత్న కార్యక్రమాలు, 4 హైవే మొబైల్ వాహనాలలో 16 మంది సిబ్బందితో 24 ఇంటూ 7 పరివేక్షణ, అవగాహన కార్యక్రమాలు లు నిర్వహించి ప్రజలకు రోడ్డు సిప్టీ పై అవగాహన కల్పించడం.

గంజా రవాణా మరియు విక్రయం చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ చేసి ఈసంవత్సరంలో 18 కేసులను నమోదు చేసి 72 ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 1,02,355 రూపాయలు విలువ చేసే 23.710 కేజీల గంజాయి, 10 వాహనాలను స్వాధీన పరదుకోవడం అయినది. వీరిలో 63 మంది మన రాష్ట్ర మనకు చెందినవారు కాగా 9 మంది వేరే రాష్ట్రమునకు చెందినవారు.

ఈ సంవత్సరంలో ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా

1) 430 పికాట కేసులలో 1957 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 25,26,724 రూపాయలను సీజ్ చేయడమైనది.

2) 278 కోడిపందాల కేసుల్లో 724 మంది ముద్దాయిలన్నీ అరెస్టు చేసి వారి వద్ద నుండి 4,10,900/-రూపాయలను మరియు 582 కోళ్లు, 674 కోడి కత్తులను స్వాధీనం పరచుకోవడంమయినది.

3) 51 డి పి ఎల్ అండ్ ఎన్ డి పి ఎల్ కేసులలో 63 మంది ముద్దాయిలను 598.845 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేయడం జరిగింది.

4) 6 సారాయి కేసులలో 7 గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 50 లీటర్ల సారాయి, 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడం అయినది.

5) 35,472 ఈ-చలానాలు ద్వారా రూ.1,13,10,698/- జరిమానా విధించడం జరిగినది.

2025 సంవత్సరంలో 42 సైబర్ నేరాలకు సంబందించిన కేసులు నమోదు అవ్వడం, 1930/సైబర్ పోర్టల్ ద్వారా 975 , ఫిర్యాదులు అందగా రూ.1,03,93,820/-ఫిర్యాదుదారులకు సంబంధించి నష్టపోయిన నగదును వివిధ బ్యాంకుల ద్వారా హెూల్డ్ చేయడం జరిగినది.

జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల పై ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం, ఫ్లెక్స్ ద్వారా, సైన్ బోర్డుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం, జన జాగృతి వెహికలే ద్వారా బహిరంగ ప్రదేశాలలో, ముఖ్యమైన కూడళ్ళలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ లు చూపించడం జరుగుచున్నది. 04.02.2025 తేదీ గుబ్బల భాస్కర్, అతని అనుచరుడు కొత్తపల్లి రుస్తుమ్ బాద్ లను రాజోలు పోలీస్ స్టేషన్ కు సంబందించిన క్రైమ్ నం 43/2025 యు/ఎస్ 331(4), 305(ఏ) బి ఎన్ ఎస్ కేసులో అరెస్ట్ చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఇతర జిల్లాలకు సంబందించిన మొత్తం 25 కేసులు ఛేదించి 40 లక్షలు విలువచేసే, 449 గ్రాముల బంగారం, 5.9 కేజీల వెండి, ఒక మోటార్ సైకిల్ రికవరీ చేయడం జరిగినది.

27-04-2025 క్రైమ్. నం 13/2025 యు/ఎస్ 331(4),305 బి ఎన్ ఎస్ కేసులో ఇంటి తాళాలు బ్రద్దలు కొట్టి దొంగతనం చేసే 3 నేరస్తులను అరెస్ట్ చేయటం ద్వారా జిల్లాకు సంబందించిన 4 కేసులు, ఇతర జిల్లాల కు సంబంధించిన 13 కేసులు మొత్తం 17 కేసులు ఛేదించి 400 గ్రాముల బంగారం మరియు 500 గ్రాముల వెండి, 6 మొబైలు ఫోన్ లు రికవరీ చేయడం జరిగినది.

04.09.2025 34 క్రైమ్ నం 215/2025 యు/ఎస్ 331(4),305 (ఏ) బి ఎన్ ఎస్ కేసులో 4 గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఇతర జిల్లాలకు సంబందించిన మొత్తం 10 కేసులు ఛేదించి చోరి సొత్తు రూ 11,58,500/- విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు రికవరీ చేయడం జరిగినది. 21.12.2025 తేదీ రాత్రి పుట ఇంటి తాళాలు బ్రద్దలు కొట్టి దొంగతనం చేసే నేరస్థుడు అయిన పతివాడ లోవరాజుని అరెస్ట్ చేసి జిల్లాకు సంబందించిన 2 కేసులు, ఇతర జిల్లాల కు సంబందించిన 2 కేసులు మొత్తం 4 కేసులు చేదించి 25 లక్షలు విలువచేసి, 185 గ్రాముల బంగారం, 1750 గ్రాముల వెండి, ఒక మోటార్ సైకిల్ రికవరీ చేయడం జరిగినది.

క్రైమ్.నం. 355/2025 యు/ఎస్ 103(1), 238 బి ఎన్ ఎస్ ఆల్టర్డ్ ఫ్రమ్ సెక్షన్. 194 బి ఎన్ ఎస్ ఎస్ అఫ్ రామచంద్రపురం పి ఎస్. రామచంద్రపురం టౌన్‌లో 10సం., మైనర్ గర్ల్ ఆత్మహత్యగా చిత్రీకరించిన హత్య కేసులో, మొదట ఎటువంటి ఆధారాలు లేకపోయినా పింగర్ ప్రింట్స్ ద్వారా చాలా చక్యంగా కేసును చేదించి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. జన జాగృతి వెహికల్ జన జాగృతి వెహికల్ ని ప్రారంబించి, ఒక ప్రాణాళిక ప్రకారం జిల్లా అంతటా త్రిప్పుతూ జిల్లాలో బహిరంగ ప్రదేశాలలోనూ, ప్రజలు రద్దీగా తిరుగుతున్న ప్రాంతాలలో, బస్ స్టాండ్ ల వద్ద వీడియో విజువల్స్ ద్వారా ప్రజలకు చేరే విధంగా మహిళలపై జరుగు అత్యాచారాల గురించి, సైబర్ క్రైమ్ గురించి, డ్రగ్ అండ్ మాదకద్రవ్యాల గురించి అవగాహన సదస్సులు చేయడం జరుగుతున్నది అని జిల్లా ఎస్ పి రాహుల్ మీనా మీడియా కు తెలిపారు.

# నూతనంగా ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జోనల్ మేనేజర్ కత్తుల రాజ్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నల్లవంతెన దిగువన కలెక్టర్ కార్యాలయం ప్రక్కన మెయిన్ రోడ్‌లో నూతనంగా ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ నూతనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జోనల్ మేనేజర్ కత్తుల రాజ్ కుమార్ విచ్చేసి బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖాతాదారులకు తమ రోజువారి బ్యాంకింగ్ అవసరాలను సులభంగా వేగంగా నిర్వహించుకునేందుకు ఈ బ్యాంక్ అవకాశాలు లభిస్తుంది బ్యాంకు బ్రాంచీలు సమీపంలో ఉండటం వల్ల నగదుల లావాదేవీలు ఖాతాల నిర్వహణ రుణాలు డిపాజిట్లు పెన్షన్లు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా పొందడం సులభం అవుతుందన్నారు ముఖ్యంగా ప్రభుత్వ పథకాల మంజూరులో బ్యాంకు కీలకపాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సౌలభ్యమైన సౌకర్యాలతో నూతనంగా ఇండియన్ బ్రాంచ్ ప్రారంభించామని అమలాపురం పట్టణ ప్రజలు ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులు ఈ యొక్క బ్యాంకు సేవలు వినియోగించుకుని ముఖ్యంగా రైతులు చిన్న వ్యాపారులు మహిళా స్వయం సహాయక సంఘాలు, వృద్ధులు, దూర ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేకుండా సేవలను ఉపయోగించుకోగలుగు తారని ప్రస్తుతం 58 కోట్లు టర్నోవర్ ఉన్న బ్యాంకు వంద కోట్లు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మోతిలాల్ మాట్లాడుతూ అమలాపురం పట్టణ ప్రజలకు ఖాతాదారులకు పరిసర ప్రాంత ప్రజలకు మరెన్నో సేవలు అందించేందుకు మెయిన్‌రోడ్‌లో బ్రాంచ్ ప్రారంభించామని ఈ యొక్క బ్యాంకు సేవలు అమలాపురం పట్టణ ప్రజలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఎమ్ లక్ష్మీనారాయణ, క్యాషియర్ వివి రమణ, క్యాషియర్ విరజా, ఏ.రాంబాబు, జి.సురేష్, డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# అంజూర్ శ్రీనివాస్ చౌదరి ప్రత్యేక పూజలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన మండపేట కలువపువ్వ సెంటర్ వద్ద వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతు ముక్కోటి ఏకాదశి రోజున ముక్కోటి దేవతలు దర్శన భాగ్యం ప్రజలకు కల్పిస్తారాని సంవత్సర కాలంలో 24 ఏకాదశులు వస్తాయి అయినప్పటికీ ఈ ఏకాదశిని హిందువులకు అత్యంత పవిత్రమైన పర్వదినంగ విశ్వసిస్తారు. ఈ రోజున వైకుంఠంలో ఉత్తర ద్వారం తెరుచుకుంటుందని భక్తుల అపారమైన నమ్మకం అని అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి గులాబీ పూలతో పూజలు చేసి స్వామివారిని అలంకరణ చేశారు. కనుల విందుగా గులాబీలతో అలంకరించిన దేవదేవుడిని భక్తులందరు భక్తిశ్రద్దలతో పూజించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాడపల్లిలో ముక్కోటి ఏకాదశి మహోత్సవం

### ఉత్తర ద్వార దర్శనంతో పరవశించిన భక్తజనం

### కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు, ఎం.పి.హరీష్ మాధుర్





**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 'కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని ఘనంగా ఏర్పాటు చేయగా, తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 5 గంటలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు తదితరులు ఎమ్మెల్యేతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేలాదిమంది భక్తులు వాడపల్లి ఆలయానికి తరలివచ్చి క్యూలైన్ల ద్వారా క్రమబద్ధంగా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, (గబ్బర్ సింగ్) కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు.ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. పూలతో రూపొందించిన దేవతామూర్తుల ప్రత్యేక అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తుల శ్రద్ధా విశ్వాసాలతో వాడపల్లి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# నూతన సంవత్సర వేడుకలలో అసాంఘికతను సహించేది లేదు

### మహిళలు, చిన్నారుల భద్రతకు సహకరించాలి - ప్రతి కూడలిలోనూ పోలీస్ పహారా ఏర్పాటు - మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు



**మండపేట రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** నూతన సంవత్సర ఆరంభ వేడుకలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు వేగంగా నడపడం, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని మండపేట రూరల్ సిఐ పి దొరరాజు మంగళవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సర్కిల్ పరిధిలో ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. ఆకతాయిలను ఉద్దేశిస్తూ నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, డీజే లు పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ప్రవర్తించాలని,మహిళల, చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి కూడళ్ళలోనూ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, పూర్తిస్థాయిలో సర్కిల్ పరిధిలో ఎస్ఐ ల ఆధ్వర్యంలో పోలీసులు పహారా నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, ఇబ్బందులకు గురి చేసినా, అనుమానాస్పద , అసాంఘిక సంఘటనలు గమనించినా తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ, ముందస్తు గా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు

### ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం, పూజా కార్యక్రమాలు - వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని ప్రతీక



గీతాలాపనలు నిర్వహిస్తున్న రామకుమార్ సుజాత దంపతులు



చీరపై అష్టోత్తరం, సహస్రనామాలు లిఖించిన శిరీష ను అభినందిస్తున్న గ్రామ పెద్దలు



వెదురుపాక గ్రామంలో భక్తుల పూజాకార్యక్రమాలు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ధనుర్మాసంలో సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశి ని వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారని, ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని దానికి ప్రతీకగా స్వామి వారిని ఉత్తర ద్వారం దర్శించుకుంటారని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు అంగర శోభనాచార్యులు, లక్ష్మీనారాయణ ఆచార్యులు లు పేర్కొన్నారు. రాయవరం మండలం లోని అన్ని వైష్ణవ దేవాలయాల లోనూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు విశేషమైన పూజలు నిర్వహించగా దేవాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి.

**ఉత్తర ద్వార దర్శనం**

మండల కేంద్రమైన రాయవరం లోని స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేంకటేశ్వర భక్తజన సంఘం ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవ కమిటీ ద్వారా భక్తులకు సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అంగర శోభనాచార్యులు, లక్ష్మీనారాయణ ఆచార్యులు లు మాట్లాడుతూ ధనుర్మాసం లో సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశి ని వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారని, ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని దానికి ప్రతీకగా స్వామి వారిని ఉత్తర ద్వారం దర్శించుకుంటారని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అన్నమయ్య ప్రాజెక్టు నుంచి వచ్చిన యింటి రామకుమార్, సుజాత దంపతులు శ్రీవారిని కీర్తిస్తూ చేసిన గీతాలాపనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం రామకుమార్, సుజాత దంపతులను వేంకటేశ్వర భక్తజన సంఘం సభ్యులు దుశ్శాలువా, నూతన వస్త్రాలతో సత్కరించారు.

**ఆకట్టుకున్న చీరపై గోవిందా నామాలు, అష్టోత్తరం**

రాయవరం మండలం లొల్ల గ్రామానికి చెందిన సుతాపల్లి శిరీష వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారికి చీరపై అష్టోత్తరం, గోవింద నామాలను లిఖించి ఆలయానికి బహూకరించారు. గోవిందనామాలు, అష్టోత్తరం రాసిన చీరను అమ్మవార్లకు అలంకరించేందుకు ఈ విధంగా చేస్తున్నట్లు శిరీష తెలిపారు. ఇప్పటి వరకు కాకినాడ కన్యకా పరమేశ్వరి, పిఠాపురంలోని పురూహూతికా అమ్మవారు, మండపేటలోని కన్యకా పరమేశ్వరి, లొల్లలోని శివాలయం, కాకినాడ శ్రీపీఠం ఇలా తొమ్మిది ఆలయాల్లో అమ్మవార్లకు లలితా సహస్రనామాలను రాసి ఆలయానికి సమర్పించినట్లు ఆమె తెలిపారు. రాయవరంలోని శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు రెండు చీరలు, శ్రీవారికి పంచెను బహూకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 11 ఆలయాల్లో ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కేవలం ఆధ్యాత్మికతతోనే ఈ విధంగా చేస్తున్నట్లు శిరీష తెలిపారు. దైవం పై భక్తి శ్రద్ధలతో శిరీష చేసిన పనిని సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, స్థానిక నేతలు పీఎస్ఆర్, తాడి రామచంద్రారెడ్డి, సత్తి వెంకటసుబ్బారెడ్డి, పులగం శ్రీనివాసరెడ్డి(పి.ఎస్ఆర్), మంతెన అచ్యుతరామరాజు తదితరులు అభినందించి ప్రోత్సహించారు

**వెదురు పాక గ్రామంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి**

రాయవరం మండలంలోని వెదురుపాక గ్రామంలో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయ అర్చకులు అంగర సూర్యనారాయణ చార్యులు, అంగర జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేషాలంకరణ, అష్టోత్తర పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ జరిగించారు. సాయంత్రం స్వామివారికి పల్లకి గ్రామోత్సవం నిర్వహించారు. పండుగ శోభ తో గ్రామంలో ని రామాలయాలలో 24 గంటల పాటు ఏకహం భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



# శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం

## నేరాలు కొంత తగ్గుదల - నూతన సంవత్సర వేడుకలలో హద్దు మీరితే చర్యలే : జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడక్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కాకినాడ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్ చెప్పారు. 2025లో కొంత శాతం నేరాలు తగ్గడానికి వివిధ రూపాల్లో పోలీసులు చేసిన కృషి ఫలించిందని ఎస్పీ వెల్లడించారు. 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నెరవేర్చుకోవాలని ఎస్పీ సూచించారు. డిసెంబర్ 31వ తేదీ బుధవారం రాత్రి మద్యం తాగి వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం నిర్వహించి రోడ్లపై తిరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిందు మాధవ్ హెచ్చరించారు. మంగళవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక నివేదికను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా 2025లో నేరాల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఆస్తి నేరాలు 738 జరగా ప్రస్తుతం వేయి నమోదుతో 35.50 శాతం పెరిగాయన్నారు. వీటి రికవరీలో ముందంజలో ఉన్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు రౌడీషీటర్లు, దొంగతనాలు చేసే వారిపై దృష్టి సారించి 229 మందిపై కేసులు నమోదు చేసామన్నారు. గత సంవత్సరం 105 మందిపై కేసు నమోదు చేయగా ప్రస్తుత సంవత్సరం వారి పట్ల అప్రమత్తంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు దృష్టి సారించారని తెలిపారు. అపహరణకు గురైన బంగారం, వెండి, ఇతర వస్తువుల రికవరీలో పురోగతి సాధించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 5.215 గ్రాములు బంగారం. 92. 401 గ్రాముల సిల్వర్ రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు గత సంవత్సర 65 నమోదు కాగా ప్రస్తుతం 46 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్లో సుమారు14 కోట్ల రూపాయల వరకు కోల్పోగా తక్షణం ఫిర్యాదు చేయడంలో బాధితుల ముందుకు రాకపోవడంతో రికవరీ చేయడం కష్టమైందని తెలిపారు. సైబర్ క్రైమ్లో భాగంగా జాతీయ బ్యాంకులు అయితే రికవరీకి ఎక్కువ అవకాశమని అదే విదేశీ బ్యాంక్ అయితే రికవరీ కష్టమవుతుందన్నారు. నిజానికి సైబర్ నేరాల నియంత్రణలో మెరుగు కనబరిచిన సిబ్బందిని ఆయన అభినందించారు. గతంలో 2715 నేరాలు జరగా, ప్రస్తుత సంవత్సరం 1739 నేరాలు మాత్రమే జరిగాయన్నారు. బాధితులకు 95.24 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు. గుడ్ టచ్ బి బ్యాడ్ టచ్ పైన 1676 అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. గత సంవత్సరం అత్యాచార కేసులు 19 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 10 మాత్రమే నమోదయ్యాన్నారు. అలాగే వరకట్నం వేధింపులు తగ్గాయని వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల్లో గత సంవత్సర 57% నమోదు కాగా రికవరీ 62 శాతానికి పెరిగిందని, వాటి విలువ ఐదు కోట్ల 60 లక్షల 20వేల 79 రూపాయలుగా ఉందన్నారు. రోడ్డు ప్రమాద భద్రత గతం కన్నా 22% తగ్గిందని తెలిపారు. ముఖ్యంగా టెక్నాలజీతో నేర నియంత్రణ గణనీయంగా పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతి నిత్యం 18 డ్రోన్లతో నిఘా, 4418 పైగా సీసీ కెమెరాలు, బాడీ బార్న్ కెమెరాలతో పరివేక్షణ, స్మార్ట్ పార్కింగ్ అలర్ట్ సిస్టం అమలు తదితర అంశాల్లో కాకినాడ జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా నేర, అసాంఘిక చర్యలు జరగకుండా పర్యవేక్షించడంలో ముందంజలో ఉన్నారని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రావు, ఏఎస్పి ఎస్ శ్రీనివాసరావులతో బాటు జిల్లాలోని సిఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు : ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సమర్థ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింట్లోనూ సమగ్ర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా ముందుకు పరుగులు తీస్తోందని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్గా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6 వేల కోట్లకు పైగా మద్దతు అందించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయం చేసి పేదలు, వృద్ధులకు భరోసా కల్పించామని అన్నారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది భోజనాలు అందిస్తూ పేదల జీవితాల్లో నమ్మకం పెంచుతున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అన్నారు. జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యక ర్తలకు గౌరవ వేతనం, గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక అభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని, విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.

# సోలార్‌తో విద్యుత్తు పొదుపు

### కాకినాడ బార్ అసోసియేషన్‌లో సోలార్ ప్రాజెక్ట్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా కాకినాడ బార్ అసోసియేషన్లో విద్యుత్ వినియోగించడం వలన పెద్ద మొత్తంలో కరెంట్ బిల్లులు వచ్చేవి. నేటితో ఆ సమస్యకు ఫుల్ స్టాప్ పడింది. కాకినాడ బార్ అసోసియేషన్లో మంగళవారం అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభించారు. అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి న్యాయవాదుల ఉత్సాహమధ్య ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టుకు సీనియర్ న్యాయవాది దివంగత సామవేదం రఘునాథ్ కుమారుడు రాజేంద్ర ఆయన తండ్రి జ్ఞాపకార్థం రెండు లక్షలు, ఎస్ఆర్ఎమ్‌టి అధినేత కంటిపూడి సారధి రెండు లక్షలు, మాజీ వినియోగదారుల సంఘ చైర్మన్ సిహెచ్ రాధాకృష్ణ కుమారుడు ఆయన తండ్రి జ్ఞాపకార్థం కిషోర్ కుమార్ లక్ష రూపాయలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ చెక్కపల్లి వీరభద్రరావు, కమిటీ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఒక గొప్ప కారణానికి తోడ్పడండి..

### జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగలి అభ్యర్థన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక గొప్ప కారణానికి తోడ్పడండి, జిల్లా కలెక్టర్ అధికార్లకు ఒక గొప్ప సంజ్ఞతో శుభాకాంక్షలు తెలియజేద్దాం అంటూ కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మంగళవారం పిలుపును ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా మీరు గ్రామం నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు క్యూఆర్ కోడ్, యుపి.ఐ.ఐడి, నగదు బదిలి, చెక్, డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో, జిల్లా కలెక్టర్ యుపిఐ ఐడి 79296001 ఏ యుబిఐఎన్ కు విరాళం అందిస్తూ జిల్లా కలెక్టర్, మిగతా అధికారులకు మీ శుభాకాంక్షలు చెప్పవచ్చని మీకు సాదరంగా తెలుపుతున్నాను. మీ ఉదార మద్దతు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న 100 ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న 15,000 మంది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలను మెరుగు పరచడానికి, వారి విద్య, శ్రేయస్సు, భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి సహాయ పడుతుంది. వీరికి మద్దతు ఇవ్వడానికి మనం చేతులు కలుపుదాం. మీ చిన్న విరాళం కూడా ఈ విద్యార్థుల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకు రాగలదు.వారి విద్య, శ్రేయస్సు భవిష్యత్తును నిర్ధారించడానికి ఉదారంగా విరాళాలు అందించాలని, మీ ప్రతీ సహకారం లెక్కించ బడుతుందని, దోమ తెరలు, ఆర్వో వాటర్ ప్లాంట్లు, లైట్లు, ఫ్యాన్లు, ఆధునిక లైబ్రరీ సౌకర్యాలను ఈ రోజే దానం చేయండని దయగల దాతలు, సంస్థలు, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సాధారణ ప్రజలకు కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి విజ్ఞప్తి చేశారు.

# పాస్టర్లకు గౌరవ వేతనంపై థాంక్యూ సీఎం సార్

### క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పాస్టర్లలకు 12 నెలల గౌరవ వేతనం విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో కాకినాడ దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్ నందు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు సమావేశమై గౌరవ వేతనం నిమిత్తం థాంక్యూ సీఎం సార్ అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం మాట్లాడుతూ రూ.60 వేల గౌరవ వేతనం తమకు ఎంతో ఎన్నో అవసరతలను తీర్చుకోవడానికిఉపయోగపడ్డాయని పాస్టర్స్ కొనియాడారు. తమను గుర్తించిన ప్రభుత్వానికి ఎప్పుడు కృతజ్ఞతలు కలిగి ఉంటామని తెలియజేశారు. యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలులోకి తీసుకుని వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రార్థనలు చేసారు. అదేవిధంగా ఇంకా గౌరవ వేతనం అందుకొని పాస్టర్లకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిషప్ పిఎన్.లాజరస్, పాస్టర్ కె.మోజేష్ కుమార్, ఎస్.ప్రభాకర్, సుభాష్, ఇమ్మానియేల్, పి.సాల్మన్, రాజు, ఆకాన్ ఏసుదాసు, కె.జార్జి బాబు,వివిధ సంస్థల నాయకులు పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ రెడ్డికి ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి. అకాడమీ సంస్థ విజయవాడలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 71వ ఐ.సి.టి. అకాడమీ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్‌లో ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ ఛాన్సలర్ అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. "ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్" అవార్డు గ్రహీత ఎన్.సతీష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ప్రోఛాన్సలర్ ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని, విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ, ఐ.సి.టి. అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో మరింత సంస్కరణలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామన్నారు. ఐ.సి.టి. లాభాపేక్ష లేని సంస్థని, ఈ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత సతీష్ రెడ్డికి ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ నల్లమిల్లి శృతి, సెక్రటరీ నల్లమిల్లి కృష్ణదీపక్ రెడ్డి, డిగ్రీ కళాశాల డైరక్టర్ సుగుణ, ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్లు ఎస్.రమాశ్రీ, ఆదిరెడ్డి రమేష్, రవి తంగజన్, రిజిస్ట్రార్ జి. సురేష్, వివిధ విభాగాల డీన్లు అభినందనలు తెలియజేశారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్.. 2025లో 60 అద్భుత విజయాలు.. : జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 2025 సంవత్సరంలో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్‌గా అమలు చేసిందని నవీన్ కుమార్ వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని నవీన్ కుమార్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని నవీన్ కుమార్ తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడమే కాకుండా, గ్రామాల్లో 'పల్లె పండుగ' ద్వారా 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్‌కు చేర్చగలిగామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని జ్యోతుల నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

### అవాంఛనీయ సంఘటనకు

# పాల్పడితే చర్యలు తప్పవు

### ఎస్సై రామలింగేశ్వరరావు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 31 రాత్రి జరుగు నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు ఏలేశ్వరం ఎస్ ఐ ఎన్.రామలింగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. రాత్రి 11 దాటిన తర్వాత ఎవరు కూడా రోడ్లపై తిరగరాదని ఆయన హెచ్చరించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకునే ముందు పక్క వారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.

# ములగపూడిలో "శ్రీరామగిరి" ప్రదక్షిణలో చిలుకూరి

## శ్రీరామ పాదుకులను శిరస్సున ధరించిన రామ్ కుమార్



**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి హిందువులకు అత్యంత పవిత్రమైన రోజు. ముఖ్యంగా వైష్ణవులకు ఇది చాలా ముఖ్యం. ఈ రోజున వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయని భక్తుల నమ్మకం. ఈ రోజు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని నమ్ముతారు. వైకుంఠ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ముక్కోటి దేవతలు ఈ రోజున విష్ణుమూర్తిని దర్శించు కోవడానికి వైకుంఠానికి వస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఇంతటి ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలోని శ్రీరామగిరి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందు రోజు రాత్రి నుంచి భక్తులు కఠిన ఉపవాసం ఉపవాసం ఉండి నియమ నిష్ఠలతో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన శ్రీరామగిరి ఆలయాన్ని సందర్శించి శ్రీరాముని దర్శించు కున్నారు. స్థానిక భక్తులతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరామ పాదుకులను శిరస్సున ధరించి, పల్లకీ మోస్తూ ఊరంతా ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరంలో సేవలు అందించిన వైద్య సిబ్బందిని, శాంతి భద్రతా సేవలను అందించిన రౌతులపూడి పోలీస్ స్టేషన్ సిబ్బందిని చిలుకూరి రామ్ కుమార్ అభినందించారు. ఈ వైకుంఠ ఏకాదశి ప్రదక్షిణ కార్యక్రమంలో పలువురు భక్తులు రాత్రంతా జాగరణ పాటిస్తూ విష్ణు సహస్రనామాన్ని పారాయణం చేసారు.

# పీపీపీ మీద అరెస్టు.... చెల్లుబాటు అవుతుందా..?

పీపీపీ అంటే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యమని అర్థం. ఇది కొత్త కాదు, వింత అంతకంటే కాదు. దేశంలో అనేక రాష్ట్రాలు పీపీపీ మోడ్ ని అనుసరిస్తూ ముందుకు పోతున్నాయి. కేంద్రంలో ప్రభుత్వాలు కూడా ఇదే అనుసరిస్తున్నాయి. పీపీపీ అంటే అది నేరమో ఘోరమో కానే కాదు, కానీ ఏపీలోనే ఎందుకు ఇది పెద్ద డిస్కషన్ అవుతోంది. రాజకీయ రచ్చ అవుతోంది అన్నదే అంతా చర్చించుకుంటున విషయం. ఏపీలో 17 మెడికల్ కాలేజీలు జగన్ హయాంలో మంజూరు అయ్యాయి. వాటిలో నాలుగైదు వైసీపీ హయాంలో ముందుకు సాగాయి. మిగిలినవి చేయాలీ అంటే నిధుల సమస్య ఉంది. దాంతో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పీపీపీ మోడ్ లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. దానికి వైసీపీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది.

**పీపీపీ మోడ్ :**

ఇక దేశంలో చూస్తే మెడికల్ కాలేజీలు పీపీపీ మోడ్ లో నిర్మాణం చేయడం అన్నది జరుగుతోంది. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు ఇక్కడ ఉంటాయి. ప్రైవేట్ సంస్థలకు కళాశాలలను నిర్మించడం, నిధులు సమకూర్చడం, నిర్వహించడం వంటి బాధ్యతలు అప్పగిస్తారు. ఇక ఇవి జిల్లా ఆసుపత్రులతో అనుసంధానించబడి ఉంటాయి. పైగా నీతి అయోగ్ తో పాటు జాతీయ మెడికల్ కౌన్సిల్ మార్గనిర్దేశం చేసే నియమాలు అనుసరించి ఉంటాయి. ఇక వీజీఎఫ్ అంటే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ తో పాటు దీర్ఘకాలిక లీజులు కూడా ఉంటాయి. ఉదాహరణకు చూస్తే 33 సంవత్సరాలకు లీజు అన్న మాట. అలాగే 150 దాకా ఎంబీబీఎస్ సీట్లు ప్రభుత్వ ప్రైవేట్ వాటా ఉంటుంది. బెడ్ ఆక్యుపెన్సీ చూస్తే ప్రభుత్వ రోగులకు 70 శాతం ఉంటుంది అని చెబుతున్నారు.

**నీతి ఆయోగ్ మార్గదర్శకాలు:** డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ అన్న విధానం ద్వారా అంతర్జాతీయ ఉత్తమ పద్ధతుల ఆధారంగా పీపీపీ ఒప్పందాన్ని చేసుకుంటారు. జాతీయ వైద్య కమిషన్ నిబంధనలు చూస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో కళాశాల స్థాపనకు 300 ప్లస్ పడకలు ఉండాలని ఉంది. ఇప్పటికే ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తూ పీపీపీలను ఇక్కడ అనుమతించ వచ్చు. ఆంధ్రప్రదేశ్ లో చూస్తే లీజు ఆస్తి బదిలీ కింద ప్రైవేట్ భాగస్వాములని చేర్చుకుంటున్నారు. క్యాంపస్‌లు అలాగే ఆసుపత్రులను నామమాత్రపు ధరలకు దీర్ఘకాలిక లీజుకు ఇస్తారు. గడువు పూర్తి అయిన తరువాత కళాశాలలను ఆసుపత్రిని తిరిగి ప్రభుత్వానికి పీపీపీ విధానంలో అప్పగిస్తారు.



శ్రీవారి ఆలయంలో

# వైభవంగా ముక్కోటి ఏకాదశి

## భక్తులకు ఉత్తర ద్వార దర్శనం - పూలంగి సేవలో రౌతు దంపతులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆనం కళాకేంద్రం ఆవరణలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం వైభవంగా నిర్వహించారు. భక్తులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తెల్లవారుజామునుంచి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే,రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, సౌభాగ్యలక్ష్మి దంపతులు, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ సూర్యకుమారి దంపతులు ఘనంగా పూలంగి సేవలో పాల్గొన్నారు. ఆలయప్రధానార్చకులు వాడపల్లి శ్రీనివాసాచార్యులు స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా రౌతు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ముక్కోటి దేవతలు స్వామివారి దర్శనానికి వచ్చే పవిత్రమైన రోజు ముక్కోటి ఏకాదశి అని అందుకనే దేశంలోని వైష్ణవాలయాలన్ని కళకళలాడు తున్నాయని పేర్కొన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్, మార్గాని భరత్ రామ్, మాజీ రుడా చైర్ పర్సన్ షర్మిల రెడ్డి మేడపాటి,సుప్రీంకోర్టు న్యాయవాది అల్లంకి రమేష్, అల్లు బాబి,సీసీసీ చానెల్ ఎండి పంతం కొండలరావు, మజ్జి రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉపాధ్యక్షుడు యియ్యపు మురళీధర్,మాజీ కార్పొరేటర్లు పొలసానపల్లి హనుమంతరావు,ఇన్నమూరి రాంబాబు, ఎ.వి.రమణ, పోలు విజయలక్ష్మి,ప్రసాదుల హరినాథ్, బెజవాడ రాజ కుమార్,మిండి నాగేంద్ర,మాజీ డిప్యూటీ మేయరు బాక్స్ ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్ జైన్,సూర్య పత్రిక సంపాదకుడు వి.ఎస్.ఎస్. కృష్ణకుమార్, నందూరి సుబ్బారావు, విశ్రాంత ఆర్డీవో, అన్నవరం మాజీ ఈవో జితేంద్ర,పెదిరెడ్ల శ్రీనివాస్,తలుపూరి ప్రసాద్, సాయిబాబా, మెట్ల ఏసుపాదం, పోలాకి పరమేష్,వరదా కిరణ్,దేశిరెడ్డి బలరామనాయుడు, అడబాల రామకృష్ణారావు, అజంతా హోటల్ బాబు, మార్గాని సురేష్, పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈవీఎంల గోడౌన్ పరిశీలించిన కలెక్టర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్‌లను తనిఖీ చేయడం జరిగిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం పరిధిలోని స్థానిక ఎఫ్‌సీఐ గోడౌన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి, నోడల్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణ నాయక్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన ఈవీఎంలపై నిరంతర సీసీ కెమెరాల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సంబంధిత రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణనాయక్, అర్బన్ తహసీల్దార్ పి.హెచ్.జి.ఆర్. పాపారావు, టీడీపీ ప్రతినిధి సలాది ఆనంద్, బీజేపీ ప్రతినిధి బి.రామచంద్రరావు, ఎన్నికల విభాగ సిబ్బంది, భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు అనుమతి కోరిన జేఏసీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధుల బృందం మంగళవారం రాజమండ్రి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, త్వరలో నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షకు అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించింది. ఎన్నికల నేపథ్యంలో చేపట్టే ఈ కార్యక్రమాలను శాంతియుతంగా, నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని జేఏసీ స్పష్టం చేసింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కొనసాగే విధంగా, ప్రెస్ క్లబ్ సంబంధిత ఆడిటింగ్, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని చర్యలు చట్ట పరమైన విధానాల ప్రకారం కొనసాగుతాయని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని తెలిపారు. దీనిపై అనుమతుల మంజూరు అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ముక్కోటి సందర్భంగా

# 'ఉత్తరద్వార దర్శనానికి' బారులు తీరిన భక్తులు





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి ఉత్తరద్వార దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయాలను ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని విద్యుత్ దీపాలతో వివిధ ఫల పుష్పాలు స్వామి అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరింపజేసి భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనం ఇచ్చారు.నరసన్నను ఉత్తర ద్వారంలో దర్శనార్థం ఏర్పాటు చేసి వేద పండితులు వేదమంత్రోత్సరణలతో ఆప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. హరినామ స్మరణలతో ఆలయాలు మార్మోగాయి. వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా దంపతులు, జిల్లా తెదేపా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, భాజపా రాజానగరం నియోజకవర్గం ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఎన్నడూ లేని విధంగా ఎముకలు కొరికే చలిలోను భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి, భక్తిశ్రద్ధలతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులు, పలువురు ఎన్డీఏ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరద్వార దర్శన ఏర్పాట్లపై భక్తులు ఆగ్రహం

## అధికారుల మధ్య కొరవడిన సమన్వయం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం పై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లను ఉత్తర ద్వారంలో భక్తుల దర్శనార్థం పల్లకిలో ఉంచారు. అయితే ఈ ఏడాది అధికారుల అంచనాకు మించి భక్తులు రావడంతో ఆలయసిబ్బంది చేతులెత్తేసిన వైనం కనిపించాయి. దీంతో భక్తుల మధ్య తోపులాట ఎక్కువ అవ్వడంతో ఉత్తర ద్వారంలో దర్శనానికి ఇబ్బందులు పడ్డారు. మరల ప్రధాన ఆలయంలో దర్శనం దగ్గర సిబ్బంది ఎవరూ లేకపోవడంతో బలవంతు లాదే రాజ్యమన్నట్లు వ్యవహరించడంతో భక్తులకు మరింత విసుగు తెప్పించింది. పైగా పూజలు చేయించుకున్న భక్తులకు ప్రసాదం లేదంటూ సిబ్బంది చెప్పిన సమాధానం భక్తులకు మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. ఏది ఏమైనా ఉత్తరద్వార దర్శనంలో అధికారుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించిందని చెప్పక తప్పదు.

పదవీ విరమణ పొందిన

# పోలీసు అధికారులకు ఎస్పీ సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అధికారులను తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. మంగళవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన డి సత్యనారాయణ (ఎస్సై కోరుకొండ), జి రామకృష్ణ పరమహంస (ఎస్సై నిడదవోలు), కే. జయలక్ష్మి (త్రీ టౌన్),ఎం రాధాకృష్ణ (ఏ ఆర్ ఎస్ ఐ)వీరిని ఎస్పీ సాలువా కప్పి ఘనంగా పూలమాలలతో జ్ఞాపికతో సత్కారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,వీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు.వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) ఎన్ బి ఎం మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్)ఎల్. చెంచురెడ్డి, డీఎస్పీ (ఏ ఆర్)రవి కుమార్, జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు

# ఆరోగ్యానికి పెద్దపీట : బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం కోరుకొండ మండలంలోని మునగాల, కోరుకొండ, రాఘవపురం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆమె చేతుల మీదుగా అందజేస్తారు. కోరుకొండ గ్రామానికి చెందిన అడివారపు లక్ష్మికి 40వేల రూపాయలు, రాఘవపురం గ్రామానికి చెందిన ముచ్చచర్ల దేవి 24వేల రూపాయలు, కోరుకొండ గ్రామానికి చెందిన ఆశ ఆకులకు లక్ష యాభై వేల రూపాయల చెక్కులను ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో ఆమె చేతుల మీదుగా అందజేసి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఎన్డీఏ నాయకులకు, బత్తుల దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను,ముక్క రాంబాబు, బదిరెడ్డి దొర, తాటికొండ బుజ్జి, ముంద్రు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

# ప్రభుత్వ కళాశాల మధ్య ఒప్పందం

## పరిశ్రమల అనుభవం, పరిశోధన, సామర్థ్యాభివృద్ధితో అవకాశాలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్) మరియు ప్రభుత్వ కళాశాల (ఆటోనమస్, రాజమహేంద్రవరం మధ్య మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో అవగాహన ఒప్పందం (ఏంఓఎ) జరిగింది. ఈ ఒప్పందం ద్వారా ఆవిష్కరణలు, ఔత్సాహిక వ్యాపారాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, సంయుక్త కలెక్టర్ &అదనపు జిల్లా మేజిస్ట్రేట్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్ వై.మేఘ స్వరూప్ సమక్షంలో అవగాహన ఒప్పందం మార్పిడి జరిగింది. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశ్రమ అనుభవం, పరిశోధన మరియు సామర్థ్యాభివృద్ధి వంటి విస్తృత అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నోడల్ అధికారి టి.వి. సూర్య ప్రకాశ్, ఇంక్యుబేటర్ హెడ్ కె.చంద్రశేఖర్, ప్రభుత్వ కళాశాల (ఆటోనమస్), రాజమహేంద్రవరం ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె., కళాశాల అధ్యాపకులు, ఆర్‌టిఐహెచ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాయోగిక జ్ఞానం, ఔత్సాహిక నైపుణ్యాలు అభివృద్ధి చెందనున్నాయని, యువ ప్రతిభను పెంపొందించడంలో, ఆవిష్కరణ ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడంలో మరియు ప్రాంతీయ అభివృద్ధికి ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## న్యూ ఇయర్ వేడుకలు నియమ నిబంధనలు పాటించాలి
## జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి డి.నరసింహ కిషోర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

**పాటించవలసిన నియమనిబంధనలు**

2026 న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 బుధవారం రాత్రి ప్రభుత్వం నిర్దేశించిన సమయం ముగిసిన వెంటనే మద్యం షాపులు, బార్లు మరియు రెస్టారెంట్లు విధిగా క్లోజ్ చేయవలెను. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము, అటువంటి వారిపై చట్ట ప్రకారం భారీ జరిమానాలతో పాటు, వారం రోజుల వరకు జైలు శిక్ష కూడా విధించబడును. మద్యం సేవించిన వారు ఆల్కహాల్ లెవెల్ 30 శాతం కంటే తక్కువ ఉన్నప్పుడు మాత్రమే, వారు ఉన్న ప్రదేశం నుంచి వెళ్ళవలెను. ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడును. బైకులపై విన్యాసాలు, రేసింగ్‌లు వంటివి చేసిన వారిపై షీట్లు తెరవబడును. హైవేలపై కానీ రోడ్లపై గాని ర్యాష్ డ్రైవింగ్, జిగ్ జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. మైనర్ అబ్బాయిలు గానీ అమ్మాయిలు గానీ తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండా రాత్రి సమయంలో తిరగరాదు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో కేక్ కటింగ్ లు, మందు గుండు సామాగ్రి కాల్చడం వంటివి పూర్తిగా నిషేధం. అర్ధరాత్రి 01:30 గంటల తర్వాత రోడ్లపై ఎటువంటి సరైన కారణం లేకుండా తిరగరాదు. న్యూ ఇయర్ వేడుకల్లో ఈవెంట్‌ల వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి, అక్కడ ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త మరియు బాధ్యత వహించాలి. అర్ధరాత్రి వేళ రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధం. శబ్ద కాలుష్యంపై కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, శక్తి టీం బృందాలను మఫ్టీలో రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి జిల్లా పోలీసులు అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లను, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, సైలెన్సర్ లేకుండా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్ని ప్రధాన రహదారులు, ముఖ్యమైన జంక్షన్ల వద్ద “పికెట్ లు, చెక్‌పోస్టులు” ఏర్పాటు చేస్తామని తెలిపారు. “టు వీలర్, ఫోర్ వీలర్ వాహనాలతో ప్రత్యేక గస్తీ” ఏర్పాటు చేశామని అన్నారు. న్యూ ఇయర్ వేడుకల ముసుగులో పేకాటలు, కోడి పందాలు, జూదము వంటివి నిర్వహించిన, ఆడినా, అశ్లీల నృత్యాలు నిర్వహించిన అటువంటి వారిపై ప్రత్యేక బృందాల ద్వారా రైడ్ లు నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయబడుతుందని అన్నారు. పైన తెలిపిన పోలీసు వారి సూచనలు తప్పక పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని, హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి

- ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ డిమాండ్
- పోలవరం నియోజకవర్గం పోలవరం జిల్లాలో వీలీనం చేయాలి
- గో బ్యాక్ నాన్ ట్రైబల్ టీచర్స్



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట,మెట్ట వీధి పెనికిలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ సత్యగ్రహ యాత్రలో భాగంగా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు దృష్టికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు 2013 భూసేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,134 మంది కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని,సత్యసాయి మంచి నీటి ట్యాంకుల ద్వారా మంచినీళ్లు అందించాలని,73 మందికి నష్టపరిహారం చెల్లించాలని,18 సంవత్సరాలు ప్యాకేజీ మంజూరు చేయాలని,ఎంపీపీ స్కూల్ కి మరమ్మత్తులు చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలపై అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఆదివాసి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ద్వారా తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, ఏజెన్సీ ప్రాంతంలో 2025 మెగా డీఎస్సీ లో సెలెక్ట్ అయిన గిరిజనేతర టీచర్స్ ను మైదాన పంపించి వేయాలని,పోలవరం జిల్లాలో పోలవరం నియోజక వర్గంలో ఉన్న మొత్తం గ్రామాలు,నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలను కూడా పోలవరం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఎస్ ప్రసాద్,కారం రాజు, కారం గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చూపులతో కవ్విస్తున్న కుర్ర భామ..



ఇండస్ట్రీలో ఎంతో మంది చైల్డ్ ఆర్టిస్ట్ లుగా రాణించి ఆతర్వాత హీరోలుగా, హీరోయిన్స్ గా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. వారిలో అనికా సురేంద్రన్ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అనికా సురేంద్రన్ తమిళ్ ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించింది. ఇండస్ట్రీలో ఎంతో మంది చైల్డ్ ఆర్టిస్ట్ లుగా రాణించి ఆతర్వాత హీరోలుగా, హీరోయిన్స్ గా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. వారిలో అనికా సురేంద్రన్ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అనికా సురేంద్రన్ తమిళ్ ఇండస్ట్రీలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించింది. నటి అనికా సురేంద్రన్ 2007లో మలయాళ చిత్రసీమలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ రంగప్రవేశం చేసింది. దీని తరువాత, ఆమె 2014 తమిళ చిత్రం మీని ఐందాల్‌లో అజిత్ కుమార్తెగా నటించింది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. ఆతర్వాత విశ్వసం అనే సినిమాలో మరోసారి మెప్పించింది. ఈ సినిమాలో కూడా అజిత్ కు కూతురిగా నటించింది. ఈ సినిమాలో అజిత్, నయనతార కూతురిగా కనిపించింది.. దాంతో అభిమానులు ఆమెను కుట్టి నయన్ అని పిలుచుకోవడం ప్రారంభించారు. ఈ చిన్నది ఇప్పుడు హీరోయిన్ గా సినిమాలు చేస్తుంది. 18 ఏళ్లకు హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. నటుడు హిప్హాప్ ఆది నటించిన తమిళ చిత్రం పిడి సర్‌లో ప్రధాన పాత్ర పోషించింది. ఈ సినిమా మంచి ఆదరణ పొందింది. ఆతర్వాత ధనుష్ దర్శకత్వంలో రూపొందిన జాబిలమ్మ నీకు అంతకోపమ సినిమాలో అనికా సురేంద్రన్ కథానాయికగా నటించింది. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది.

## చీరకట్టులో చిలకమ్మా..

### వయ్యారాలతో కవ్విస్తున్న రెజీనా కాసాండ్రా



రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా .. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా.. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది రెజీనా అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది ఈ అమ్మడు. స్టార్ హీరోల సినిమాల్లో కనిపించినప్పటికీ లాభం లేకుండా పోయింది. తెలుగుతో పటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అందాల భామ. తెలుగులో ఈ అమ్మడు 14 సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ కనిపించి అదరగొట్టింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. చిరంజీవి, రామ్ చరణ్ కలిసి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో దుమ్మురేపింది రెజీనా కాసాండ్రా. హిందీలోనూ ఈ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంది, కేసరి చాప్టర్ 2, జాట్ సినిమాలో కనిపించింది ఈ వయ్యారి భామ. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. దాంతో ఈ బ్యూటీ ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. కొంటె కామెంట్స్ తో రెచ్చిపోతున్నారు.

క్రీడా వాయిస్

# ఈ ఏడాది టాప్ 10 తోపు ప్లేయర్లు వీళ్లే..

## లిస్ట్‌లో నలుగురు మనోళ్లే భయ్యో..

కొత్త ఏడాదిలో భారత జట్టు కీలక టోర్నీలు ఆడనుంది. ఇందులో ఐసీసీ టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. అలాగే, కివీస్ జట్టులో టీమిండియా కొత్త ఏడాదిని ప్రారంభించనుంది. కాగా, 2025లో ప్రపంచ వ్యాప్తంగా రికార్డుల నెలకొల్పిన టాప్ 10 ప్లేయర్లు ఎవరో ఓసారి చూద్దాం.. 2025లో క్రికెట్ ప్రపంచంలో యువ ఆశాకిరణాలు, సీనియర్ ఆటగాళ్ల నుంచి అనేక చిరస్మరణీయ ప్రదర్శనలను చూసింది. కొందరు దిగ్గజాల వారసత్వం స్థిరపడగా, మరికొందరు యువ ప్రతిభావంతులు తదుపరి తరానికి వారధులుగా తమ స్టోరీని రాయడం ప్రారంభించారు.

ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 10 మంది క్రికెటర్లు ఎవరో ఓసారి చూద్దాం..

1. శుభ్మన్ గిల్ (%ాష్త్రబఎఖెఅ +అశ్రీశ్రీ%): అండర్-19 రోజుల నుంచే గిల్ అద్భుతమైన టెక్నిక్, షాట్లతో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్‌లను గుర్తు చేశాడు. ఈ ఏడాది వన్డేల్లో నిలకడగా రాణించిన గిల్, టెస్టుల్లో కూడా తన ముద్ర వేశాడు. టీమ్ ఇండియా సీనియర్లు లేని ఇంగ్లాండ్ టెస్ట్ పర్యటనలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి, 5 మ్యాచ్‌ల్లో 75.40 సగటుతో 754 పరుగులు చేశాడు.

రికార్డులు: విరాట్ కోహ్లీ (254లి) రికార్డును అధిగమించి, టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా (269) నిలిచాడు. ఆసియా బయట ఒకే ఇన్నింగ్స్‌లో 250o పరుగులు చేసిన తొలి భారతీయుడిగా సచిన్ (241లి) రికార్డును బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఏడాది 1,764 పరుగులతో (సగటు 49.00) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో 7 సెంచరీలు ఉన్నాయి.

2. జాకబ్ డఫీ: న్యూజిలాండ్ పేసర్ డఫీ ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 36




మ్యాచ్‌ల్లో 81 వికెట్లు పడగొట్టి, 40 ఏళ్ల నాటి రిచర్డ్ హ్యాడ్లీ రికార్డును అధిగమించాడు. ఐపీఎల్ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇతడిని 2 కోట్లకు దక్కించుకుంది.

3. టెంబా బావుమా : తన పొట్టితనంపై వచ్చే మీమ్స్‌ను లెక్కచేయకుండా, దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బావుమా అద్భుతాలు చేశాడు. అతని సారథ్యంలో దక్షిణాఫ్రికా తొలిసారిగా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలుచుకుంది. అలాగే భారత్‌లో 2-0తో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది.

4. జో రూట్: ఈ అనుభవజ్ఞుడు వన్డేలు, టెస్టుల్లో ఇంగ్లాండ్ ఆశాదీపంగా నిలిచాడు. ఈ ఏడాది 1,613 పరుగులతో మూడవ అత్యధిక రన్-గెట్టర్‌గా నిలిచాడు. ఎట్టకేలకు ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ సెంచరీ, విజయాన్ని అందుకున్నాడు. అలాగే ఇయాన్ మోర్గాన్‌ను దాటి ఇంగ్లాండ్ తరపున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

5. షాయ్ హోప్ : వెస్టిండీస్ జట్టు ఒడిదుడుకుల్లో ఉన్నా, హోప్ మాత్రం నిలకడగా రాణించాడు. ఈ ఏడాది 1,760 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం టెస్ట్ హోదా ఉన్న అన్ని దేశాలపై అంతర్జాతీయ సెంచరీ చేసిన మొదటి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.

6. అభిషేక్ శర్మ : టీ20ల్లో భారత్ తరపున ఈ ఏడాది అత్యధిక పరుగులు (859) చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇతని స్ట్రైక్ రేట్ 193 కంటే ఎక్కువగా ఉండటం విశేషం. ఒక క్యాలెండర్ ఇయర్‌లో 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌పై 141లి పరుగులు చేసి, ఐపీఎల్ చరిత్రలో ఒక భారతీయుడి అత్యధిక స్కోరు రికార్డును నెలకొల్పాడు.

7. రచిన్ రవీంద్ర: న్యూజిలాండ్ తరపున ఈ ఏడాది అత్యధిక పరుగులు (1,382) చేసిన ఆటగాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వీరుడిగా నిలిచాడు. కేన్ విలియమ్సన్ రికార్డును దాటి ఐసీసీ వన్డే టోర్నీల్లో అత్యధిక సెంచరీలు చేసిన కివీ ఆటగాడిగా ఎదిగాడు.

8. విరాట్ కోహ్లీ: 2025 కోహ్లీకి అత్యంత ప్రత్యేకం. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్‌సిబి కి ఐపీఎల్ టైటిల్‌ను అందించడంలో కీలక పాత్ర పోషించాడు (657 పరుగులు). టెస్టుల నుంచి తప్పుకున్నా, వన్డేల్లో తన సత్తా చాటుతూ 651 పరుగులతో భారత్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ప్రతిసారి తనను విమర్శించిన వారికి తన బ్యాట్‌తోనే సమాధానమిచ్చాడు.

9. మాట్ హెన్రీ: ట్రెంట్ బౌల్ట్, టిమ్ సౌథీ లేని లోటును భర్తీ చేస్తూ న్యూజిలాండ్ పేస్ విభాగాన్ని ముందుండి నడిపించాడు. 27 మ్యాచ్‌ల్లో 65 వికెట్లతో ఈ ఏడాది మూడవ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

10. కుల్దీప్ యాదవ్: భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ అన్ని ఫార్మాట్లలోనూ రాణించాడు. 25 మ్యాచ్‌ల్లో 60 వికెట్లతో ఈ ఏడాది భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆసియా కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అజేయంగా నిలవడంలో ఇతని పాత్ర కీలకం.

# ప్రపంచ క్రికెట్‌కు పెద్దన్న.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బోర్డులు సైతం అడుక్కునేలా.. బీసీసీఐ ఖజానా రికార్డులు

%దీజజ×% : బీసీసీఐ తలరాతను మార్చేసిన ప్రధాన నిర్ణయం ఐపీఎల్ ప్రారంభం. 2008లో మొదలైన ఈ లీగ్, భారత క్రికెట్ బోర్డు ఖజానాను నోట్ల కట్టలతో నింపేసింది. కేవలం మీడియా హక్కులు (టీవీ, డిజిటల్) అమ్మడం ద్వారానే బోర్డు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తోంది.

%దీజజ×% : ప్రపంచ క్రికెట్‌లో బీసీసీఐ అంటే ఒక తిరుగులేని శక్తి. గత 25 ఏళ్లలో భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎదిగిన తీరు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్మక మానవు. కేవలం ఆటను నిర్వహించే ఒక సంస్థగా మొదలై, నేడు ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రీడా బోర్డుగా అవతరించింది. నేడు బీసీసీఐ నెట్ వర్త్ రూ.18,000 కోట్లకు పైమాటే. ఇతర దేశాల క్రికెట్ బోర్డులు సంపాదనలో కనీసం బీసీసీఐ దరిదాపుల్లోకి కూడా రాలేవు. ఈ భారీ ఆర్థిక బలమే ఐసీసీ నిర్ణయాల్లోనూ భారత్‌కు తిరుగులేని ఆధిపత్యాన్ని కట్టబెట్టింది.

ఐపీఎల్ తెచ్చిన విప్లవం

బీసీసీఐ తలరాతను మార్చేసిన ప్రధాన నిర్ణయం ఐపీఎల్ ప్రారంభం. 2008లో మొదలైన ఈ లీగ్, భారత క్రికెట్ బోర్డు ఖజానాను నోట్ల కట్టలతో నింపేసింది. కేవలం మీడియా హక్కులు (టీవీ, డిజిటల్) అమ్మడం ద్వారానే బోర్డు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తోంది. దీనికి తోడు జాతీయ జట్టు జెర్సీ స్పాన్సర్‌షిప్, టైటిల్ స్పాన్సర్‌షిప్, స్టేడియం టికెట్ల అమ్మకాలు, ఐసీసీ నుంచి వచ్చే వాటా బీసీసీఐని ధనవంతుల బోర్డుగా మార్చాయి.

అంకెల్లో బీసీసీఐ ఆదాయం

గత కొన్నేళ్లలో బీసీసీఐ ఆదాయం రాకెట్ వేగంతో పెరిగింది. 2017-18లో బోర్డు సంపాదన కేవలం రూ.2,916 కోట్లు ఉండగా.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అది ఏకంగా రూ.10,054 కోట్లకు చేరింది. అంటే దాదాపు 3.34 రెట్ల వృద్ధి అన్నమాట. 2020లో కరోనా వల్ల ఆదాయం కాస్త తగ్గినప్పటికీ, ఆ తర్వాత జరిగిన టీ20 వరల్డ్ కప్‌లు, ఐపీఎల్ కొత్త టీమ్స్ రాకతో ఆదాయం మళ్ళీ పుంజుకుంది. కేవలం 2024-25లోనే బీసీసీఐ రూ.3,358 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం విశేషం. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు బోర్డు రూ.8,963 కోట్లు సంపాదించింది.

మున్ముందు మరిన్ని కోట్లు

క్రికెట్ ఫార్మాట్లు మారుతున్నాయి, ఆదరణ పెరుగుతోంది. టీ20 లీగ్స్, డిజిటల్ వ్యూయర్‌షిప్ పెరుగుతున్న కొద్దీ బీసీసీఐ ఆదాయం ఇంకా పెరిగే అవకాశం ఉంది. రాబోయే ఐదేళ్లలో మీడియా హక్కుల వేలం ద్వారా వచ్చే ఆదాయం గత రికార్డులను తిరగరాయడం ఖాయం. బీసీసీఐ దగ్గరున్న ఈ ఆర్థిక బలమే భారత దేశంలో క్రికెట్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, దేశవాళీ ఆటగాళ్లకు భారీ జీతాలు ఇవ్వడానికి తోడ్పడుతోంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com